# నినాదం

ఆదివారం
15 మార్చి 2026

తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం




## గద్వాల ఎమ్మెల్యే కుమారుడి వివాహానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

**గద్వాల బ్యూరో మార్చి 14 (నినాదం)**

గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడు సాయి సాకేత్ రెడ్డి, ఐశ్వర్యల వివాహ మహోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హెలిక్యాప్టర్లో గద్వాలకు చేరుకున్నారు. కలెక్టరేట్ సమీపంలో ఉన్న హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రికి జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, పలువురు ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పుష్పగుచ్చాలు, అందజేసి, శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఐజ రహదారిలో ఉన్న వివాహ వేదిక వద్దకు పటిష్ట పోలీస్ బందోబస్తు నడుమ ముఖ్యమంత్రి రోడ్డు మార్గంలో చేరుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కళ్యాణ వేదిక వద్దకు చేరుకోగానే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, పలువురు నాయకులు సాదరంగా స్వాగతం పలికారు. కళ్యాణ వేదిక పైకి చేరుకున్న ముఖ్యమంత్రి నూతన దంపతులకు పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రాకతో వివాహానికి వచ్చిన అశేష జనం సందడి చేయగా సీఎం రేవంత్ రెడ్డి వారికి అభివాదం చేస్తూ నమస్కరించారు. అనంతరం సీఎంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పెళ్లి విందు ఆరగించారు. భోజనం అనంతరం తిరిగి హెలిపాడ్ వద్దకు చేరుకున్న సీఎంకు ప్రజా ప్రతినిధులు, అధికారులు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, నాగర్ కర్నూల్ ఎం పి మల్లు రవి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు, జోగులాంబ జోన్ డిఐజి ఎల్. ఎస్. చౌహన్, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పి శ్రీనివాస రావు,అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలో ప్రస్తుతం చీకటి అధ్యాయం

### ట్రంప్‌కు మోకరిల్లుతున్న మోడీ... వామపక్ష పార్టీలు ఏకమై ముందుకు సాగాలి.. కొత్తగూడెం విజయాలు ఆదర్శం

### తెలంగాణ గడ్డపై కమ్యూనిస్టులది త్యాగాల చరిత్ర: సిపిఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి14(నినాదం)**

భారత దేశ చరిత్రలో జరుగుతున్న ప్రస్తుత పరిస్థితులు చీకటి అధ్యాయమని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇష్టాను రీతిగా దేశాల మీద దాడులు చేస్తూ విచక్షణా రహితంగా పసి పిల్లలను సైతం చంపుతుంటే భారతదేశ ప్రధాని నరేంద్రమోడి కమీనం నోరు మెదపకుండా ట్రంప్ కు మోకరిల్లినట్లు వ్యవహరిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ అన్నారు. పాల్వంచలోని సుగుణ గార్డెన్స్లో సిపిఐ తరుపున గెలిచిన ప్రజా ప్రతినిధులైన మునిసిపాల్ కార్పొరేటర్లు, సర్పంచ్, ఉప సర్పంచుల రాష్ట్ర వ్యాప్త శిక్షణా తరగతుల రెండో రోజు కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. ఇంధన కొనుగోళ్ల విషయంలో ట్రంప్ ఆంక్షలు విధిస్తుంటే మోడి మౌనపాత్ర పోషించడం సరైంది కాదన్నారు. యుద్ధ కారణంగా ప్రాణాలు పోతున్నాయని, పసి పిల్లలు సమిదలు అవుతున్నారని, దీనిపై మోడి నోరు ఎందుకు మెదపరని ప్రశ్నించారు. అమెరిగా దురాఘతాలు పెరిగుతున్నప్పటికీ భారత ప్రధాని ట్రంప్ కు భయపడుతూ చేష్టలుడికి కూర్చున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నానాటీ పరిస్థితులు దిగజారిపోతున్నాయని, దీనిపై వామపక్ష లౌకిక శక్తులు





ఐక్యమై ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కమ్యూనిస్టుల సహకారం లేకుంటే ప్రభుత్వాలు మనుగడను కోల్పోతాయని, దేశంలో యూపిఏ 1 ప్రభుత్వం ఉన్నప్పుడు ఉపాధి హామీ, సమాచార హక్కు, అటవీ హక్కుల చట్టం రూపొందాయని, యుపిఏ 2 ప్రభుత్వం నుండి వామ పక్షాలు వైదొలగినప్పవడు అన్నీ కుంభ కోణాలే చోటు చేసుకున్నాయ న్నారు. తెలంగాణ గడ్డపై కమ్యూనిస్టులది త్యాగాల చరిత్ర అని, ఆ వీరోచిత చరిత్ర ఇప్పుడు కొత్తగూడెం నియోజకవర్గంలో పునరావృతం అవుతోందన్నారు. దేశ కమ్యూనిస్టు రాజకీయాల్లో కొత్తగూడెం నియోజకవర్గ విజయాలు ఆదర్శమని, ఎంఎల్ఏగా కూనంనేని సాంబశివరావు గెలిచిన నాటి నుండి గ్రామ పంచాయితీ ఎన్నికలతో పాటు కార్పొరేషన్ ఎన్నికల్లోనూ విజయపరంపర కొనసాగిందని, రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో ఇదే హవా కొనసాగాలన్నారు. జనవరి 18 ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన సిపిఐ శతవసంత ఉత్సవ ముగింపు సభ కనీవినీ ఎరుగని రీతిలో జరిగిందని, దీంతో కమ్యూనిస్టుల ఖిల్లా ఖమ్మం ఎరుపు వర్ణంగా మారిందన్నారు. ఈ వేడుకకు పెద్ద ఎత్తున యువత హాజరయ్యారని, దీనితో కమ్యూనిస్టు పార్టీ పట్ల యువత ఆకర్షితులవుతున్నారని అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ నుండి గెలిచిన వారిలో 90 శాతం యువతరం ఉందని, ఇది శుభ పరిణామం అన్నారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన కమ్యూనిస్టులపై గురుతర బాధ్యత ఉందని, ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ విస్తరణకు పాటుపడాలని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా సుపరిపాలన అందించి ప్రజల్లో చెరగని ముద్ర వేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, సర్పంచ్ సృజన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వశ్య పద్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, బేజవాడ వెంకటేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వరరావు, కర్రి బిక్షవతి, అజయ్ సారధి, మూడ్ గణేష్ పాల్గొనగా మునిగడప పద్మ, ఉమా వాసిరెడ్డి మురళీ స్టీరింగ్ కమిటీ సభ్యులుగా వ్యవహరించారు.

### జడ్చర్ల విద్యుత్‌లో తొలగిపోనున్న

# అంతరాయాలు... లో ఓల్టేజీ సమస్యలు

### జడ్చర్లకు అందుబాటులోకి వచ్చిన తిమ్మాజీపేట డబుల్ సర్క్యూట్ విద్యుత్ లైన్

### ఐదేళ్లుగా పెండింగ్ లో ఉన్న లైన్ నిర్మాణాన్ని పూర్తి చేయించిన అనిరుధ్ రెడ్డి

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, మార్చి 14 (నినాదం న్యూస్)**

జడ్చర్ల నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా మెరుగుదల, గృహ జ్యోతి పథకం కింద పేదలకు ఉచిత విద్యుత్, వ్యవసాయ గృహావసరాలకు కొత్త కనెక్షన్లు అందించడానికి ఇప్పటి వరకూ రూ.231.50 కోట్లను ఖర్చు చేసామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఐదేళ్లుగా పెండింగ్ లో ఉన్న జడ్చర్ల– తిమ్మాజీపేట 132 కేవీ డబుల్ సర్క్యూట్ లైన్ నిర్మాణాన్ని రూ.19.20 కోట్లతో ప్రస్తుతం పూర్తి చేయించామని దీంతో నియోజకవర్గంలో లో ఓల్టేజీ సమస్య పూర్తిగా తీరిపోతుందని వివరించారు. జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో విద్యుత్ సమస్యలను అధిగమించడానికి అవసరమైన అదనపు ట్రాన్స్ఫార్మర్లు, కొత్త లైన్ల ను ఏర్పాటు చేయడం జరుగుతోందని శనివారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఇప్పటి వరకూ జడ్చర్ల నియోజకవర్గానికి భూత్పూర్–పాలకొండ–జడ్చర్ల–బాలానగర్ 132 కేవీ లైన్ ప్రధాన ఆధారంగా ఉండగా ఇది ప్రతి రోజూ ఓవర్ లోడ్ కావడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తేవని, లో ఓల్టేజీ సమస్య కూడా అధికంగా ఉండేదని తెలిపారు. ఈ సమస్యను అధిగమించడానికి తిమ్మాజీపేట 220 కేవీ సబ్ స్టేషన్– జడ్చర్ల డబుల్ సర్క్యూట్ లైన్ గత ప్రభుత్వ హయాంలోనే మంజూరు చేసినా గడచిన ఐదేళ్లుగా ఈ లైన్ పనులు పూర్తి చేయకుండా పెండింగ్ లో పెట్టారని చెప్పారు. ఈ విషయం గురించి తాను అసెంబ్లీలో ప్రస్తావించడంతో ప్రభుత్వం స్పందించి 21 కి.మీ.ల తిమ్మాజీపేట–జడ్చర్ల–పోలేపల్లి సెజ్ వరకూ ఈ డబుల్ సర్క్యూట్ లైన్ పనులను పూర్తి చేయడంతో ప్రస్తుతం ఈ కొత్త లైన్ కూడా జడ్చర్ల నియోజకవర్గానికి అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ కొత్త లైన్ తో నియోజకవర్గంలోని లో



ఓల్టేజ్ సమస్య పూర్తిగా తగ్గిపోతుందని, వేసవిలో కూడా అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా అందుబాటులో ఉంటుందని వివరించారు. కాగా నియోజకవర్గంలోని 182 గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీ పరిధిలో 2023 డిసెంబర్ నుంచి ఇప్పటి వరకూ రూ.38.88 కోట్ల వ్యయంతో కొత్తగా 1296 ట్రాన్స్ఫార్మర్లను సమకూర్చడం జరిగిందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. రూ.32.21 కోట్లతో కొత్తగా 4602 వ్యవసాయ, 4076 గృహ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 40258 కుటుంబాలకు గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ ను అందిస్తుండగా దీని కోసం ప్రభుత్వం ఇప్పటి వరకూ రూ.24.19 కోట్లను సబ్సిడీగా విడుదల చేసిందని వివరించారు. నియోజకవర్గానికి కొత్తగా 33 కేవీ సబ్ స్టేషన్లు 21 మంజూరు కాగా వీటి కోసం ప్రభుత్వం రూ.69.21 కోట్లను విడుదల చేసిందని చెప్పారు. అలాగే నవాబుపేటకు కొత్తగా మంజూరైన 132 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.42 కోట్లను కూడా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. నవాబుపేట మండలానికి మంజూరైన మూడు సబ్ స్టేషన్ల నిర్మాణ టెండర్లు ఖరారయ్యాయని,బాలానగర్ మండలానాకి మంజూరైన 4 సబ్ స్టేషన్లలో రెండు సబ్ స్టేషన్ల పనులు కొనసాగుతుండగా, మరో రెండు సబ్ స్టేషన్లు ప్రారంభోత్సవానికి సిద్ధమైయ్యాయని తెలిపారు. రాజాపూర్ మండలానికి మంజూరైన రెండు సబ్ స్టేషన్లలో ఒకదాని నిర్మాణం కొనసాగుతుండగా, మరొక దానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ జరుగుతోందన్నారు. జడ్చర్ల పట్టణానికి మంజూరైన 4 సబ్ స్టేషన్లలో రెండింటి పనులు జరుగుతుండగా, మరో రెండు సబ్ స్టేషన్ల టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. జడ్చర్ల రూరల్ మండలానికి మంజూరైన మూడు సబ్ స్టేషన్ల టెండర్ల ప్రక్రియ కొనసాగుతుండగా మిడ్జిల్ మండలానికి మంజూరు చేసిన 4 సబ్ స్టేషన్లలో ఒకటి ప్రారంభోత్సవానికి సిద్ధం కాగా మరో మూడు సబ్ స్టేషన్లు టెండర్ల దశలో ఉన్నాయని అనిరుధ్ రెడ్డి వివరించారు. ఇది కాకుండా 33 కేవీ, 11 కేవీ లైన్ల మెరుగుదల కోసం ప్రభుత్వం రూ.11.17 కోట్లను మంజూరు చేసిందన్నారు. మొత్తం మీద కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జడ్చర్ల నియోజకవర్గంలో విద్యుత్ వెలుగుల కోసం ఇప్పటి వరకూ రూ.213.50 కోట్లను ఖర్చు చేయడం జరిగిందని, ఇది పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధుల కంటే చాలా ఎక్కువ అని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వివరించారు.



### పశువులకు గాలికుంటు

## నివారణ టీకాలు వేయించాలి

### వడ్డేపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్.మంజుల

**గద్వాల ప్రతినిధి మార్చి 14 (నినాదం )**

శనివారం పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య అధికారి డాక్టర్ స్వరూపారాణి తో కలిసి వడ్డేపల్లి మండలం శాంతినగర్ లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్ మంజుల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పశువుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పక వేయించాలని అన్నారు.పాడి పశువుల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా ఉండాలన్నారు. టీకాలు చేయించు కుంటే వ్యాధి నిరోధక శక్తి లభించి పశువులు ఆరోగ్యంగా ఉంటాయాన్నారు. ఈ కార్యక్రమంలో 172 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి (వి.ఎల్ఓ) వర ప్రసాద్, ఎల్. ఎస్. ఏ. షేక్ లతీఫ్, ఒ ఎస్ లు రవికిరణ్, వెంకటమ్మ, కృష్ణ, గోపాల మిత్ర లక్సమ్మన్న పాల్గొన్నారు.



## బైకును ఢీకొన్న బస్సు

### అక్కడికక్కడే వ్యక్తి మృతి

**చేవెళ్ల మార్చ్ 14 (నినాదం):-**

బైకును ఆర్టీసీ బస్సు ఢీకొని ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చేవెళ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం దాదాపు రెండు గంటల 30 నిమిషాల సమయంలో, వికారాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, టీజీ 09 జెడ్ 0443 నంబర్ గల బస్సు,హైదరాబాదు నుంచి వికారాబాద్ వైపు, వెళ్తున్న క్రమంలో, కేసారం గేటు సమీపంలో, అటువైపుగా వెళ్తున్న గ్లామర్ బైక్ నంబర్ ఏపీ 31 బిఎక్స్ 5798 గల బైకులు ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో బైకు నడుపుతున్న వ్యక్తి వాసంశెట్టి శ్రీను తండ్రి రామకృష్ణ, వయస్సు (27), కర్ణాటక రాష్ట్రం నివాసి, అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, పోలీసులు ఘటన స్థలాలు చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని తెలిపారు.

### చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని

## జయప్రదం చేయాలి

### మట్టపల్లి వీరబాబు

**అనంతగిరి, మార్చి 14(నినాదం):**



ఈ నెల 17న హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశాన్ని పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు మట్టపల్లి వీరబాబు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ...పంచాయతీ కార్మికుల వేతనాలను నేరుగా వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని, వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





### విలువలతో కూడిన

## విద్యను అందిస్తున్న గెలాక్సీ స్కూల్

### రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ ఎం డి తాహేర్

**గద్వాల ప్రతినిధి మార్చి 14 (నినాదం)**



జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిధిలోని చిన్న తాండ్రపాడు గ్రామంలో గెలాక్సీ పాఠశాలలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఎం డి తాహెర్ పేర్కొన్నారు. శనివారం గ్యాలక్సీ పాఠశాల 8వవార్షిక మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా అన్ని రకాలైన వసతులతో చిన్న తాండ్రపాడు లాంటి చిన్న గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో గెలాక్సీ స్కూల్ ను నిర్మించి అక్కడి విద్యార్థులకు చక్కటి భవిష్యత్ ప్రణాళికలు అందిస్తున్నన్నారు.విద్యార్థుకు విలువలతో కూడిన విద్యను అందింస్తున్న కరస్పండెంట్ కె వినోద్ కుమార్ మరియు ప్రిన్సిపాల్ కె.దీపిక రవీంద్ర ధీర లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఇదే పాఠశాలలో ఉపాధ్యాయినిగా చేసి ప్రస్తుతం అదే గ్రామానికి సర్పంచ్ గా ఎదగడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మోటివేషన్ స్పీకర్ రవీంద్ర ధీర, వివిధ పాఠశాలల కరస్పండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో గ్లాకోమా అవగాహన ర్యాలీ





**మధిర, మార్చి 14(నినాదం):**

ప్రపంచ గ్లాకోమా వారోత్సవాల సందర్భంగా (8-14) గ్లాకోమా వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మధిర పట్టణంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అంబేద్కర్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ రోడ్డు ఫ్లై ఓవర్ వరకు జరిగినది. ఈ కార్యక్రమానికి ఏరియా హాస్పిటల్ మధిర సూపరిటెమ్ డెంట్ డాక్టర్ అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ మధిర ఆప్తాలమాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర్, పీహెచ్సీ దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, హెచ్ ఈ ఓ గోవింద్, సూపర్వైజర్లు సుబ్బలక్ష్మి, లంకా కొండయ్య పాల్గొన్నారు. రిటైర్డ్ ఆయుష్ వైద్యులు డాక్టర్ అనంతయ్య, ఆశా వర్కర్లు మరియు అంగన్వాడీ సిబ్బంది కూడా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గ్లాకోమా కంటి చూపులు నెమ్మదిగా దెబ్బతీసే ప్రమాదకర వ్యాధి అని తెలిపారు. ముఖ్యంగా 40 సంవత్సరాలు పైబడిన వారు కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా ముందుగానే గుర్తించి చికిత్స పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు ఏరియా హాస్పిటల్ మధిర సంయుక్తంగా నిర్వహించారు.

## పోలీస్ సిబ్బందికి గ్లూకోజ్ ప్యాకెట్స్ అందించిన సీఐ

**జమ్మికుంట, మార్చి 14 (నినాదం)**

మార్చి నెలలోనే ఎండ వేడిమి విపరీతంగా ఉండడంతో ప్రతిక్షణం విధి నిర్వహణలో బిజీగా ఉండే పోలీసు సిబ్బందికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండడం కోసం వారికి మాస్క్ లతోపాటు గ్లూకోజ్ ప్యాకెట్స్ అందించిన జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్. ఎండ నుండి ఉపశమనం పొందడానికి ఎనర్జీ డ్రింక్ అవసరమని సిబ్బంది కి గ్లూకోజ్ ప్యాకెట్స్ అందించడం జరిగిందని తెలిపారు. బాధ్యతతో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్తలు తీసుకోవాలని వీలైనంతవరకు ఎండ నుండి తమను తాను కాపాడుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో మరింత విపరీతమైన ఎండలు ఉండబోతున్నాయని వాతావరణ శాఖ సూచనలు చేయడం జరిగిందని భవిష్యత్తులో కూడా వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని సీఐ తెలిపారు.



### ప్రశాంతంగా ప్రారంభమైన

## పదవ తరగతి పరీక్షలు

**వలిగొండ, మార్చి 14 (నినాదం):**

మండల కేంద్రంలో శనివారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. అందులో మొత్తం విద్యార్థులు 522 మంది విద్యార్థులకు గాను 519 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు 3 గురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని ఎంఈఓ సుంకోజు భాస్కర్ తెలిపారు.

### కాన్సిరాం 92వ జయంతి వేడుకలను

# విజయవంతం చేయాలి

### బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్

**అమరచింత మార్చి 14, (నినాదం):**

హైదరాబాదు బోరబండ లో ఈనెల 15న జరుగు కాన్సిరాం 92వ జయంతి వేడుకలను బహుజనులంతా విజయవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్ పిలుపునిచ్చారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్ ఉమ్మడి మండలాల ఇంచార్జ్ అశోక్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు. అమరచింత, ఆత్మకూరు మండలాల నుండి హైదరాబాద్ బోరబండకు బి బిఎస్పి పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్తున్నట్లు ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ బహుజనుల కోసమే అహర్నిశలు పనిచేస్తుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ కాన్సిరాం 92వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని వారు కోరారు



నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
15 మార్చి 2026

# ప్రేమ సోదర భావానికి ప్రతీక రంజాన్

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి







**వనపర్తి ప్రతినిధి, మార్చి 14 (నినాదం)**

పవిత్ర రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని, ముస్లింలందరూ రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో రంజాన్ మాసం ను పురస్కరించుకొని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఇఫ్తార్‌లో పాల్గొని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపి పలువురికి రంజాన్ తోఫా అందజేశారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఐక్యత పెంపొందించే పండుగగా రంజాన్ ప్రత్యేక స్థానం కలిగి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందేలా కృషి కొనసాగుతోందని తెలిపారు.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ ఉపవాసం ద్వారా ఆత్మ నియంత్రణతో పాటు పేదల పట్ల సానుభూతి పెంపొందుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం, సహకారంతో సమాజ అభివృద్ధికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్పర్సన్ మాధవి రమేష్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముజహిద్, ముస్లిం మత పెద్దలు ఆఫ్జలుద్దీన్, రహీం, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు




# 'గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ హైదరాబాద్ అభివృద్ధి అప్రతిహతం'

## జయేష్ రంజన్

**హైదరాబాద్, మార్చి 14 (నినాదం):**

గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ల విస్తరణతో హైదరాబాద్ నగరం అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా అప్రతిహతంగా దూసుకుపోతోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ పేర్కొన్నారు. శనివారం రాయదుర్గంలోని జీ. నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "హైదరాబాద్ అభివృద్ధి ఎప్పటికీ ఆగదు. ముఖ్యంగా గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ఈ నగరం ప్రధాన కేంద్రంగా మారింది. కార్పొరేట్ రంగమే కాకుండా, నాన్-కార్పొరేట్ లు కూడా వివిధ రంగాల్లో వేగంగా విస్తరిస్తూ తమ ప్రాముఖ్యతను చాటుకుంటున్నాయి" అని వివరించారు. ఇన్వెస్కో ఇండియా హెచ్ఆర్ హెడ్ ప్రత్యూష శర్మ మాట్లాడుతూ.. నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నప్పటికీ, నాయకత్వ బాధ్యతలు చేపట్టే విషయంలో ఇంకా కొంత లోటు కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన నాయకులను తీర్చిదిద్దడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె పిలుపునిచ్చారు. జి ఎన్ ఐ టి ఎస్, వైస్ చైర్‌పర్సన్ జి. విద్య రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. "కేవలం ఉద్యోగం కోసం కాకుండా, ఒక పటిష్టమైన కెరీర్‌ను నిర్మించుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలి" అని సూచించారు. మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించే ఉమెన్ లీడర్‌షిప్ ఇనిషియేటివ్స్ ప్రాముఖ్యతను వివరిస్తూ, సంస్థల్లోనే నాయకులను తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# పది పరీక్షలు ప్రారంభం..!





**పాలేరు మార్చి 14( నినాదం)**

పది పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలం లోని సింగారెడ్డిపాలెం గురుకుల పాఠశాల, చెరువుమాధారం ఉన్నత పాఠశాల, నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 425 మందికి 424 మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు పర్యవేక్షించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్నాపత్రాలను డిపార్ట్మెంట్ ఆఫీసర్లు తీసుకెళ్లారు. అర గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలలోకి వెళ్లారు.

# వర్షాకాలంలో కాలనీ మునగకుండా ముందస్తు చర్యలు



**హుస్నాబాద్ మార్చి 14 (నినాదం)**

హుస్నాబాద్ మండలం పందిళ్ళ గ్రామంలో వర్షాకాలంలో కాలనీలోనికి వరద నీరు రాకుండా గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ ముందస్తు చర్యలను చేపట్టారు. గ్రామంలోని వడ్డెర కాలనీలో వర్షాకాలం వస్తే కాలనీ వరద నీటిలో మునుగుతుండడంతో సమస్యను గుర్తించి ఆ నీటిని సమీపంలోని కుమ్మరి కుంటలోకి వెళ్లేలా శనివారం నాడు జెసిబి సహాయంతో కాలువలని సిద్ధం చేశారు. సమస్యను గుర్తించి వర్షాకాలం రాకముందే సమస్య పరిష్కారానికి కృషి చేసినటువంటి సర్పంచ్ కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటిన స్నేహితులు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**అశ్వాపురం,మార్చి14( నినాదం):**

మండల పరిధిలోని జగ్గారం గ్రామానికి చెందిన మీసేవ నిర్వాహకుడు కోరేం రమేష్ ఇటీవల ఆకస్మికంగా మరణించడంతో గ్రామంలో విషాదం నెలకొంది. కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రమేష్ స్నేహితులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సహాయం అందించారు.2008 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన అతని స్నేహితులు కలిసి రూ.20,500 సేకరించి రమేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టకాలంలో కుటుంబానికి కొంతమేర ఆదరణ కలిగించాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్నేహితులు మృతుడు రమేష్ ను స్మరించుకుంటూ అతని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సానుభూతి తెలిపారు.

# మండలంలో గుప్త నిధుల తవ్వకాల కలకలం

## పోలీసుల అదుపులో ఇద్దరు

**మహదేవపూర్ మార్చి 14, (నినాదం):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం లో గుప్తనిధుల తవ్వకాలు కలకలం రేపాయి. మహాదేవపూర్ ఎస్సై సాయి శశాంక్ తెలిపిన వివరాల ప్రకారం సూరారంలోని పాయింట్ లో జెసిబి సహాయంతో గుప్త నిధుల తవ్వకాలు చేపట్టారని కాగా విషయం తెలిసి అక్కడికి వెళ్లి విచారించగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని మరి కొంతమంది పరారీలో ఉన్నట్లు ఆయనే తెలిపారు. గుప్తనిధుల పేరుతో తవ్వకాలు చేపట్టడం చట్ట విరుద్ధమని ఎవరైనా ఇటువంటి అక్రమ తవ్వకాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బి.ఎస్ గుంపు గిరిజన మోడల్ స్కూల్‌లో

# అభివృద్ధి పనులకు శ్రీకారం

**రూ.40 లక్షలతో కొత్త తరగతి గదుల నిర్మాణం.. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటి కోసం మినీ ఆర్వో వాటర్ ప్లాంట్**





**అశ్వాపురం, మార్చి 14(నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, బి.ఎస్ గుంపు గ్రామంలోని గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ప్రైమరీ మోడల్ స్కూల్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమానికి హాజరైన పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఎంపీడీవో ముత్యాలరావు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.తదనంతరం ఐటిడిఎ సహకారంతో రూ.40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అలాగే రూ.25 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన మినీ (ఆర్వో) ప్లాంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు, ఈఈ మధుకర్, ఐటిడిఎ ఏఈ ప్రసాద్, పి. మధు, జిపిఓ లక్ష్మణ్, మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, గాదకేశవ రెడ్డి, తుమ్మలచెరువు సర్పంచ్ ఎట్టి నరేష్, మనబోతులగూడెం సర్పంచ్ పోడియం పవన్, చాప ముత్తయ్య, ఊస అనిల్, లంక మల్లరావు, వేముల విజయ్, కోలా శశికాంత్, తోట విష్ణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.










## మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో

# గాలికుంటు పశు వైద్య శిబిరాలు

**మధిర, మార్చి 14 (నినాదం):**

శనివారం ఉదయం గాలికుంటు పశు వైద్య శిబిరాలు మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో తొర్లపాడు, సిరిపురం, జిలుగుమాడు, నాగవరప్పాడు, చిలుకూరు గ్రామాల్లో నిర్వహించినారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రకారం పార్టీలు రిజర్వేషన్ కల్పించాలి

**బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు..!**

**పాలేరు మార్చి14( నినాదం)**




ఎస్సీ వర్గీకరణ ప్రకారం రాజకీయ పార్టీలు రిజర్వేషన్ కల్పించి రాబోయే ఎంపిటిసీ, జడ్పిటసీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు సమన్యాయం పాటిస్తూ రిజర్వేషన్లు కేటాయించాలని బహుజన సమాజ్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు కోరారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంపిటిసీ, జడ్పిటీసీ ఎన్ని కల్లో రిజర్వేషన్ ప్రకారం ఎస్సీ ఉపకులాలతోపాటు మహిళలకు కూడా 33శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడే అన్ని వర్గాల ప్రజలకు సమాన రాజకీయ అవకాశం దక్కినట్టు అవుతుందని బొడ్డు బాబురావు అన్నారు.



## నేటి నుండి నెలరోజులపాటు మహనీయుల జయంతి

# మాసోత్సవ వేడుకలు

**మహనీయుల వేడుకలను అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయండి**

**ఆర్మూర్, మార్చి 14 ( నినాదం):**

ఈనెల 15 ఆదివారం నుండి వచ్చేనెల 15 వరకు బాల్కొండ నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో,ప్రతి మండల కేంద్రంలో మహనీయుల జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు, అంబేద్కర్ యువజన సంఘాల యువకులు అధిక సంఖ్యలో విచ్చేసిజయప్రదం చేయాలని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ నాయకులు సావెల్ గంగాధర్ పిలుపునిచ్చారు. శనివారం మోర్తాడ్ మండలం నుండి ఎర్గట్ల గ్రామంలో ఆదివారం రోజు జరిగే మాన్యవర్ కాన్సిరాం జయంతి వేడుకలకు పాదయాత్ర చేపట్టారు. ఆదివారం ఎర్గట్ల గ్రామంలో జరిగే మాన్య వర్ కాన్సిరాం అన్ని గ్రామాల ప్రజలు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఈనెల 18న మోర్తాడ్ మండలంలోని గాండ్లపేట గ్రామంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. నెలరోజులపాటు మహనీయుల జయంతి వేడుకలకు అన్ని గ్రామాలలో పర్యటించి ప్రజలను, యువకులను చైతన్యం చేయడం జరిగిందని, నెల రోజులపాటు జరిగే మహనీయుల జయంతి వేడుకలను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు, అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు ప్రముఖ న్యాయవాది మామిడి రాజేశ్వర్, సీనియర్ నాయకులు మల్లూరి రాజారాం, సావెల్ బెనర్జీ, రాజారెడ్డి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మామిడి రాజు, తదితరులు, పాల్గొన్నారు.

# పూడిక తీస్తుండగా బావితో పడిన క్రేన్

**ముగ్గురి మృతి..మరొకరి పరిస్థితి విషమం... జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదం**







**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

సాగునీటి కోసం వ్యవసాయ బావి పూడికతీత పని ముగ్గురి ప్రాణాలను బలి తీసుకుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం కొరికిశాలలో ఈ ఘటన చోటు చేసుకుంది. కొరికిశాల గ్రామంలో వ్యవసాయ బావిలో క్రేన్ సాయంతో పూడికతీత పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు క్రేన్ బావిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో కొరికిశాల గ్రామానికి చెందిన సుకిన దేవరావు (48)బండారి అభిలాష్(16) పిడిసిల్ల గ్రామానికి చెందిన సరిగోమ్ముల పైడి (53)మృతి చెందగా సుకిన మోహన్ రావు పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం హాస్పటల్ కు తరలించారు. ఈ సంఘటనతో జిల్లాలో విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# 42 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

**కోదాడ, మార్చి 14 (నినాదం):**



కోదాడ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో కృష్ణారెడ్డి ఇంటి వద్ద సివిల్ సప్లై అధికారులు దాడి చేసి 42 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. డొమెస్టిక్ సిలిండర్ల నుంచి చిన్న సిలిండర్లకు గ్యాస్ మార్చేందుకు ఉపయోగిస్తున్న పరికరాలను కూడా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అనంతరం పంచనామా నిర్వహించి సిలిండర్లను శ్లోక గ్యాస్ గోదాముకు తరలించినట్లు అధికారులు తెలిపారు

# లక్కవరంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**కోదాడ,మార్చి 14(నినాదం)**



అనంతగిరి మండలంలోని లక్కవరం గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నిధులతో సుమారు రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ ఆళ్ల నవ్య సురేందర్ రెడ్డి శనివారం శంఖుస్థాపన చేశారు. గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆమే తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవరపల్లి లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి త్రివేణి, వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆదివారం, తెలంగాణ
15 మార్చి 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## మొదటి రోజు పది పరీక్షలు ప్రశాంతం



**ధర్మారం మార్చి 14 (నినాదం)** ఈరోజు ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు మండలంలో ప్రశాంతంగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ తెలిపారు. విద్యార్థులు 100% హాజరయ్యారని, 5 సెంటర్లలో 710 విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు ఈరోజు రాశారు, విద్యార్థులకు త్రాగునీరు, వైద్య, సదుపాయాలు అన్ని కల్పించినట్టు ఆయన తెలిపారు.

## వ్యక్తిత్వ వికాసానికి పుస్తక పఠనం ఎంతో ముఖ్యం




**నర్సంపేట, మార్చి14 (నినాదం) :** ఖానాపురం మండలంలోని అయినపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో పుస్తకాల అందజేత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ అనిత బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ కవి, లీడ్ గ్రామీణ గ్రంథాలయాల వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, శోభారాణి దంపతులు హాజరై విద్యార్థినులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో పుస్తకాల పాత్ర అత్యంత కీలకమని, పఠన సంస్కృతి వ్యక్తిత్వ వికాసానికి మూలాధారమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాల స్థాపన ద్వారా విద్యార్థుల్లో విజ్ఞాన దాహాన్ని తీర్చడమే తమ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు పుస్తకాలను స్నేహితులుగా చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాసుల రవికుమార్, శోభారాణి ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపల్ అనిత మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థినులలో చదువుపై ఆసక్తిని పెంచుతూ, విజ్ఞాన వికాసానికి దోహదపడే విధంగా స్ఫూర్తిదాయకంగా నిలిచింది అని, తమవేతనంలో 33 శాతాన్ని సమాజానికి కేటాయిస్తున్న రవికుమార్ దంపతులు ఈ తరానికి ఆదర్శనీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యారాణి, నవ్యశ్రీ, లైబ్రేరియన్ రమ్య, రవళి, మాధవి, సువర్ణ, స్వాతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హాలీం సెంటర్‌ను సందర్శించిన సిద్ధార్థ



**మిర్యాలగూడ మార్చి 14 (నినాదం):** మిర్యాలగూడపట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఉన్న చౌరస్తా కేఫ్‌లోగయాస్, యూనస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హలీమ్, హరీస్ సెంటర్‌ను బిఆర్ఎస్ నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్ధార్థ సందర్శించారు. ఈసందర్భంగానిర్వాహకులను అభినందించారు. వినియోగదారులకు నాణ్యమైన రుచికరమైన హలీమ్ అందించాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ, ఉత్తమ ప్రమాణాలతో హలీం తయారు చేసి అందించాలని కోరారు. ఈ సందర్భంగా నల్లమోతు సిద్ధార్థ, కౌన్సిలర్లకు గయాస్ ఆధ్వర్యంలోఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోమిర్యాలగూడ మున్సిపల్ కౌన్సిలర్లు ఇలియాస్ ఖాన్, వజ్రం, మాజీ కౌన్సిలర్ మాజీద్, మాజీ వైస్ చైర్మన్ మగ్దూం, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షోయబ్, 29 వ వార్డు ఇంచార్జ్ మస్తాన్, నాయకులు నాహిద్, అసిన్, ఇమ్రాన్, అయాజ్, బిక్కన్, తదితరులు పాల్గొన్నారు.

## కేశవపురంలో ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**మిర్యాలగూడ, మార్చి 14 (నినాదం) :** ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాలలోనే 3500 ఇందిర ఇండ్లను నిర్మించాం. శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం మండలం కేశవపురం, రామోజీ తండా గ్రామంలోని లబ్ధిదారుల పలు నూతన ఇందిరమ్మ ఇళ్ళను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అతిత్వరలోనే మిర్యాలగూడ పట్టణంలో కూడా 2500 ఇళ్లకుశ్రీకారం చుట్టబోతున్నాము అని అన్నారు.. గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ ల కోసం రాష్టాన్ని అప్పుల కుప్పగా చేసింది అని అన్నారు.. ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక సంక్షేమాలను పేద ప్రజలకు అందించి వారి అందరి ఆశీస్సులతో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో, నిన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి నిరాజనాలు పలికి అధిక స్థానాల్లో ఆశీర్వధించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ, మండల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాగేశ్వరరావుని కలిసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు



**అమీన్ పూర్, మార్చి 14 (నినాదం):** మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన శివానందం మర్యాదపూర్వకంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసిన మార్కెట్ కమిటీ పటాన్చెరు మండలం నందిగామ గ్రామ మాజీ సర్పంచ్ అయిన శివానందం, నూతనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు తమకు అప్పజెప్పిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తామని మంత్రికి హామీ ఇచ్చారు. అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కూడా కలిసి, తనపై నమ్మకం ఉంచి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో నందిగామ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ యాదవ్ శ్రీకాంతరెడ్డి. కొడకాంచి కృష్ణ , వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మాదాసు రాజశేఖర్, మార్కెట్ కమిటీ సభ్యులు కూడా మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# తల్లిదండ్రులు, గురువులకు పాదపూజా చేసిన విద్యార్థులు





**కల్వకుర్తి, మార్చి 14 (నినాదం):** తమ కంటిపాపలైన చిన్నారులు సున్నిత హస్తాలతో తమ పాదాలను కడుగుతుంటే ఆ తల్లిదండ్రులు ఉప్పొంగిపోయారు. మరికొందరు తన్మయత్వానికి లోనై చిన్నారులను గుండెలకు హత్తుకున్నారు. ఇంకొందరు ఉబ్బితబ్బిబ్బై ఆనంద భాష్పాలు రాల్చారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని వికాస్ టెక్నో పాఠశాల ఆధ్వర్యంలో కన్వెన్షన్ హాల్లో సంస్కార వికాస సాధన యోగ విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య రమేష్ గురూజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ గురూజీ విద్యార్థులకు యోగ విజ్ఞాన సంస్కారం ముఖ్యమన్నారు. రెండు సమాజంలో విద్యార్థులు నైతిక విలువలను పెంపొందించుకొని తల్లిదండ్రులను పెద్దలను గురువులను గౌరవించాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. యోగ విజ్ఞాన సంస్కారంలో భాగంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పిన గురువుల పాదాలు కడిగారు. తల్లిదండ్రులను, గురువులను కుర్చీలపై కూర్చుండబెట్టి విద్యార్థులు నేలమీద కూర్చుని భక్తి శ్రద్ధలతో పాదాలు కడిగారు. అనంతరం కాళ్లపై పూలను ఉంచి పూజలు నిర్వహించారు. మెడలో పూలమాలలువేసి కాళ్లను పసుపు, కుంకుమతో అలంకరించారు. తర్వాత పాదాలను వస్త్రంతో శుభ్రంగా తుడిచి పాదాభివందనం చేశారు. తమ తల్లిదండ్రులు, గురువులు ఆయురారోగ్యాలతో జీవించాలని సకల సంపదలతో తులతూగాలని ఆకాంక్షించారు. దీంతో తల్లిదండ్రులు, గురువులు ఆనందానుభూతులను వ్యక్తం చేశారు. తమ కన్నబిడ్డలు ఎల్లవేళలా సుఖంగా,సంతోషంగా ఉండాలని, భవిష్యత్ లో వారు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వికాస్ టెక్నో పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ రాఘవాచారి, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, కావలి కుమార్, శీను, భవాని, అపర్ణ, నిహారిక, మహాలక్ష్మి, రాజలక్ష్మి, శృతి,మహమ్మదీ, శ్రావణి టీనా తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో అన్నదానం




**కల్వకుర్తి,మార్చి 14 (నినాదం) :** లయన్స్ క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ శ్రీ జూలూరి రమేష్ బాబు – రాజేశ్వరి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో గల ప్రయాణికుల ప్రాంగణం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రయాణికుల ప్రాంగణం వద్ద అన్నదానం చేసి ఆకలితో ఉన్నవారి ఆకలిని తీర్చడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షులు చిగుళ్ళపల్లి శ్రీధర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా ప్రతినెల సేవా కార్యక్రమాల ద్వారా క్లబ్ మరింతగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. చార్టెడ్ అధ్యక్షులు కల్మిచర్ల రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కల్వకుర్తి లయన్స్ క్లబ్ ఉన్నతంగా పనిచేస్తున్నది తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల గోపాల్, గుబ్బ కిషన్, శ్రీనివాసులు, ప్రకాష్ బాలకృష్ణ,దారమోని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారం కాకతీయ స్కూల్ యాన్యువల్ డే వేడుకలు

- ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు




**కీసర, మార్చి 14, (నినాదం) :** కీసర సర్కిల్, నాగారం డివిజన్ పరిధి గోపికృష్ణ కాలనీలో కాకతీయ స్కూల్ అన్యువల్ డే వేడుకలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, జవహర్ నగర్ ట్రాఫిక్ సిఐ శివశంకర్, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం నర్సరీని పర్యవేక్షించిన సర్పంచ్



**మల్హర్ మార్చి 14 (నినాదం):** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక... 99 రోజుల ప్రణాళిక నందు.. చిన్నతూండ్ల గ్రామపంచాయతీ పరిధిలో.. వన మహోత్సవశీ నర్సరీని సర్పంచ్ గడ్డం క్రాంతి రణదేవ్, పర్యవేక్షించడం జరిగినది ప్రతిరోజు రెండు పూటలా మొక్కలకి నీరు పట్టించి మొక్కలను కాపాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లూ దేవేందర్ తో పాటు నర్సరీ వాషర్ మహేందర్ రావు, మరియు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా సాగేందుకు చర్యలు

- ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి



**చేగుంట: మార్చి 14 (నినాదం):** శనివారం నుండి మొదలైన పదవ తరగతి పరీక్షలు చేగుంట మండలంలో ఆరు పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి అదేవిధంగా మండలంలోని ఆరు పరీక్ష కేంద్రాలకు గాను బాలికలు 335 మంది బాలురు 334 మంది మొత్తం మండలంలోని 669 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై పరీక్షలు రాశారు. అనంతరం మక్క రాజుపేట లోని పరీక్ష కేంద్రాన్ని రామాయంపేట సిఐ వెంకటరాజ్ గౌడ్ చేగుంట ఎస్సై చైతన్య కుమార్ పోలీస్ సిబ్బంది కట్టు దిట్టమైన చర్యలు చేపట్టారు.

# జ్ఞా(వే)పకాల చెట్లకు ఏమైంది

- ఔషధ గుణాలు కలిగిన చెట్లకు అంతు చిక్కని రోగం
- వేపచెట్లకు డైబ్యాక్ డిసీస్
  హైస్కూల్ గ్రౌండ్‌లోని వేపచెట్లతో ఎన్నో జ్ఞాపకాలు
- వేపచెట్లు ఎండిపోతుండడంతో
  ఆవేదన వ్యక్తం చేస్తున్న వృక్ష ప్రేమికులు



**హుజూరాబాద్, మార్చి 14 (నినాదం):** పాత తరం నుండి నేటితరం యువత వరకు హుజూరాబాద్ హైస్కూల్ గ్రౌండ్‌లోని వేపచెట్లు అందరికీ ఎంతో ప్రత్యేకం. సందర్భం ఏదైనా వేదిక ఈ వేప చెట్లే. హుజూరాబాద్ పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్క గ్రామ ప్రజలందరూ పంచాయితీలు అయినా,స్నేహితులు కలుసుకోవడం, పిల్లల ఆటలు, ఎండ అయినా వాన అయినా ఈ చెట్ల కిందనే సేద తీరేవారు . సాయంకాలం ఈ చెట్ల కింద కూర్చొని తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటారు.క్రీడాకారులకు ఇదొక ల్యాండ్ మార్క్ లా ఉంటూ అందరికీ ఎన్నో మెమోరీస్ ఇచ్చిన ఈ చెట్లు ప్రస్తుతం నిర్జీవస్థితిలో ఉన్నాయి. తమ చిన్నతనం నుండి ఎన్నో జ్ఞాపకాలకు నేలవైన ఈ చెట్లు ఎండిపోవడంతో సామాజిక మాధ్యమాలలో తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. కొందరు చెట్లకి కరోనా వచ్చిందని, మరికొందరు చెట్లు చనిపోయాయని రకరకాలుగా అనుకుంటున్నారు.వేప చెట్టును ఔషధ చెట్టుగా అంటారు. చర్మ సమస్యలకు, పళ్ళ సమస్యలకు, శరీర శుద్ధికి , ఇలా వేప చెట్టు ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుంది. కానీ ఇప్పుడు ఈ చెట్లు ఇలా అవడం చూసి వృక్ష ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెట్లు ఇలా అవ్వడానికి అసలు కారణం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్రం విభాగం విద్యార్థులు చేసిన పరిశోధనల ప్రకారం,ఇది డై బ్యాక్ డిసీస్,ఫామాప్సిస్ అజాడిరాక్ట ఫంగస్ దీనికి కారణమని , చెట్టు కొమ్మల్లోని అగ్ర భాగం నుండి మొదలై చెట్టు అంత ఫంగస్ వ్యాపిస్తుందని,దగ్గర దగ్గరగా ఉన్న మొక్కలకి తొందరగా వ్యాప్తి చెందుతుందని. దీనికి సీజన్ మరియు వాతావరణ పరిస్థితులు కూడా కారణమని .ఆకులన్నీ రాలిపోయాక వర్షాలు పడ్డప్పుడు మళ్లీ మొక్క చిగురించాక వ్యాధి తగ్గి.మళ్లీ రీజనరేట్ అవుతాయని చనిపోవని ప్రొఫెసర్ వివరించారు.మళ్లీ ఈ చెట్లు చిగురిస్తే కళ్ళారా చూడాలని హుజూరాబాద్ ప్రజలు వృక్ష ప్రేమికులు ఎదురుచూస్తున్నారు.

## పాదయాత్రలో పాల్గొన్న బీజేపీ బూత్ అధ్యక్షుడు చిందం అంజి



**కరీంనగర్, మార్చి 14(నినాదం):** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు మరియు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్వహించిన 'అంజన్న ఆశీర్వాద యాత్ర'లో పాల్గొనడానికి బీజేపీ కార్యకర్తలు శనివారం భారీగా తరలివచ్చారు. శ్రీ మహాశక్తి దేవాలయం నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర కొండగట్టు వరకు సాగింది. ఈ యాత్రలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ ఆలుగునూరు పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీకి చెందిన 133వ పోలింగ్ కేంద్ర బీజేపీ బూత్ అధ్యక్షుడు చిందం అంజి ఇంటి నుంచే పాదయాత్ర ప్రారంభించారు. ఆలుగునూరు శివారులో ఎల్ఎండీ కాలనీ సమీపంలో నివసించే ఆయన ఉదయం స్థానిక శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకుని అక్కడి నుంచి పాదయాత్రగా శ్రీ మహాశక్తి దేవాలయానికి చేరుకున్నారు. తదనంతరం మహాశక్తి దేవాలయం నుంచి ప్రారంభమైన 'అంజన్న ఆశీర్వాద యాత్ర'లో పాల్గొని కొండగట్టు వరకు పాదయాత్ర చేసి ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చిందం అంజి మాట్లాడుతూ, కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంటే కొండగట్టుకు పాదయాత్రగా వెళ్లి మొక్కు తీర్చుకుంటానని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించిన నేపథ్యంలో, ఆయన అడుగుజాడల్లో నడవాలనే ఉద్దేశంతో ఇంటి నుంచే పాదయాత్ర ప్రారంభించానని తెలిపారు.

## అంగన్వాడీ టీచర్లకు సన్మానం



**మిర్యాలగూడ, మార్చి 14 (నినాదం) :** నల్గొండలో మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడ సీడీపీఓ రేఖల మమత, అంగన్వాడీ టీచర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో జరిగిన వేడుకల్లో భాగంగా ఐసీడీఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టులో ఉత్తమ సేవలందించిన సూపర్వైజర్ పద్మ,అంగన్వాడీ టీచర్స్ ఇంద్రపల్లి సైదమ్మ, జ.మల్లీశ్వరి, సాయి, సుజిత,బొంద పార్వతి, ఆయా విజయలక్ష్మిలను ఇంచార్జి జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి హరిత శాలువలు, మెమెంటోలు అందించి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

## పేద ముస్లింలకు రంజాన్ కిట్లు పంపిణీ



**సిద్దిపేట, మార్చి 14,(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మైనారిటీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు నాగరాజు రెడ్డి, ప్రవీణ్ విమర్శించారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఏకలవ్య భవన్‌లో 26, 27 వార్డుల పేద ముస్లింలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు లబ్దిదారులకు సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలందరికీ రంజాన్ కిట్లు అందించేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని కొనసాగించడం లేదని అన్నారు. ప్రభుత్వం కిట్లు ఇవ్వకపోయినా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పేద ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా నిత్యావసర సరుకులు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కనకరాజు, బీఆర్ఎస్ నాయకులు పవన్ గౌడ్, కిట్టు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలి

## రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

### మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షాన్ వాజ్



**కల్వకుర్తి, మార్చి 14 (నినాదం) :** కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో పవిత్ర రంజాన్ పండుగను జరుపుకోవాలని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షాన్ వాజ్ ఖాన్ కోరారు. రంజాన్ పండుగ రోజున ముస్లిం సోదరులకు నమాజ్ చేసుకోవడానికి ఏర్పాటు చేయవలసిన సౌకర్యాల కోసం శనివారం మున్సిపాలిటీలోని రెండు ఈద్గాలను మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,మస్జిద్ కమిటీ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,నాయకులు మక్బూల్,గణేష్,సోఫీ, చిత్తారి శ్రీనివాసులు,పాండు యాదవ్,గౌస్,మన్సూర్, ఖయ్యూం,మాసం, తదితరులు పాల్గొన్నారు.

## 18న పశువుల సంత వేలం



**కల్వకుర్తి, మార్చి 14 (నినాదం) :** ఈనెల 18న కల్వకుర్తి పశువుల సంత వేలం వేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్ తెలిపారు. పశువుల సంతతో పాటు తై బజార్, వధశాల, పట్టణంలోని చికెన్, మటన్, చేపల వ్యర్థాల వేలంపాట నిర్వహిస్తామని పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు డిపాజిట్ చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. పశువుల సంతకు రూ. 10 లక్షలు, తై బజార్కు రెండు లక్షలు, వధశాలకు రూ.20,000 డిపాజిట్ చెల్లించాలని కోరారు.

ఆదివారం, తెలంగాణ
15 మార్చి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## నేడు మాన్యవార్ కాన్సీరామ్ జయంతి



**వికారాబాద్, మార్చి 14(నినాదం):** బహుజన రాజ్యం కోసం బాటలు వేసిన పోరాటయోధుడు మాన్యవార్ కాన్సీ రామ్ 92 వ జయంతి నేడు. ఈ సందర్భంగా ఆయన పోరాటపటిమను నేటి తరాలతో పంచుకునే ప్రయత్నం చేద్దాం. 1943 రాపర్ జిల్లా పంజాబ్ రాష్ట్రం లో జన్మించిన ఆయన బి ఎస్సీ పట్టభద్రుడై డిఆర్ డి వో లో ఉద్యగం చేసిన ఆయన ఉద్యోగానికే పరిమితం కాకుండా బహుజనల రాజ్యం కోసం ఆహర్నిశలు శ్రమించి రాజకీయాలకు కొత్తపాఠాలు నేర్పిన ఘనత ఆయన స్వంతం 1984లో బహుజన్ సమాజ్ వాది బి ఎస్ పి పార్టీని స్థాపించి ఈ దేశంలోనే పెద్ద రాష్ట్ర మైన ఉత్తర్ ప్రదేశ్ పై నీలి జెండాను ఎగురవేసిన ధీరుడు కాన్సీరామ్. బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగా రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టపరంగా అందరికీ సంక్రమించాలి కాని మనువాదుల ద్వారా ఎస్సీ, ఎస్టీ బి సీ లైన బహుజన సమాజం ఆర్థిక, సామాజిక రంగాల్లో వెనుకబాటుకు కారణం బ్రామ్మహణీయ మనువాద వ్యవస్థ వల్లనేనని తదితర కారణాలతోనేనని గ్రహించిన ఆయన బహుజనుల రాజ్యాధికారం కోసం సమాలోచనలు చేసిన ఆయన బహుజన రాజ్యాధికారం కోసం బహుజనుల ఐక్యతకోసం కృషి చేయడం ప్రారంభించారు. ఎవరెంతో వారికంత భాగసామ్యం ఉండాలన్న ఆకాంక్ష తో ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ఆయన స్ఫూర్తిగా బహుజన రాజ్యం సాకారం దిశగా ముందుకు రావాలని బహుజన రాజ్యం ఆశావాహులు పిలుపునిస్తున్నారు. ఓట్లు మావి సీట్లు మీవా అంటూ నినధించిన కాన్సీరామ్ ఆశయాలను కొనసాగించడం కోసం బహుజనులు నడుం బిగించాలని కోరుతున్నారు. ప్రస్తుతం అన్నిరంగాల్లో బహుజనులు దోపిడికి గురకతున్నారని ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగ పరంగా విద్యా, ఉద్యోగ రాజకీయాల్లో జనాభా ఆధారంగా లభించాల్సిన నేపథ్యంలో జనాభా లో సాగానికి పైగా ఉన్న ఓబీసీలకు పాక్షికంగానే లభిస్తుందని అంటున్నారు. ఈ సమాజంలో సమూలంగా మారాలని మార్పుకోసం బహుజనులు రాజ్యాధికారం కోసం బహుజనులు మేధావులు ఉత్సాహవంతులు ఏలాంటి కార్యాచరణ చేయాలన్న ఆకాంక్షతో ఉన్నారని దీనికి ఒక్కటే మార్గం మాన్యవార్ కాన్సీ రామ్ చూపిన విధివిధానాలను అనుసరించాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు. సామాజిక మార్పు అనేది ఏ కొద్ది మందో కోరుకుంటే రాదని డానికి అనుకూలించాల్సిన పరిస్థితులు ఉన్నప్పుడే అది సాధ్యమవుంటుందని మేధావులు భావిస్తున్నారు. అందుకోసం మాన్యవార్ కాన్సీ రామ్ సిద్ధాంతాన్ని పాటించాలని పిలుపునిస్తున్నారు. ముఖ్యంగా దళితులు బిసీలతో కలిసి నడవాలని భావిస్తున్నారు. అందుకోసం పూలే, అంబేద్కర్ వాదాన్ని బలంగా వినిపించాలని భావిస్తున్నారు. బహుజన మేధావులు ఎవరికీ వారుగా కాకుండా ఐక్యంగా ఒక్కతాటిపై రాజ్యాధికారం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని అంటున్నారు. అప్పుడే మాన్యవార్ కాన్సీరామ్ కు నిజమైన నివాళి దక్కుతుందని అంటున్నారు. బహుజనుల విశ్వాసం చురగొన్న రోజు రాజ్యాధికారం కూతవేటుదూర రమేనని అందుకోసం బహజనుల ఐక్యతను చాటలని అంటున్నారు. నేడు మాన్యవార్ కాన్సీరామ్ జయంతిని బహుజనులందరు స్వచ్ఛందగా ఘనంగా జరుపుకోవాలని దళిత మేధావులు పిలుపు నిచ్చారు.

## తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఆకుల మహేష్ కుమార్ ఘన విజయం



**వికారాబాద్, మార్చి 14 (నినాదం):** తెలంగాణ హైకోర్టు పరిధిలో నిర్వహించిన తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో అడ్వకేట్ ఆకుల మహేష్ కుమార్ ఘన విజయం సాధించారు. మొత్తం 203 మంది అభ్యర్థులు పోటీ చేసిన ఈ ఎన్నికల్లో ఆయన మూడో స్థానంలో నిలిచి గెలుపొందడం విశేషం. న్యాయవాదుల మధ్య మంచి పేరు సంపాదించిన మహేష్ కుమార్ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అందరి అభిమానాన్ని పొందారు. కోర్టు పరిసరాల్లో అవసరమైన సౌకర్యాల కోసం ముందుకు రావడం, అవసరమైన వారికి సహాయం చేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. సీరియల్ నెంబర్ 77తో పోటీ చేసిన మహేష్ కుమార్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న న్యాయవాదులకు ఉచితంగా పుస్తకాలు అందించడం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం, ప్రమాదాల్లో గాయపడిన వారికి ఆసుపత్రుల్లో సహాయం చేయడం వంటి సేవల ద్వారా ఆయన మంచి గుర్తింపు పొందారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన న్యాయవాదులు మంచి మెజార్టీతో ఆయనను గెలిపించారు. ఈ పదవీ కాలం ఐదు సంవత్సరాలు ఉంటుంది. ఈ సందర్భంగా తనను విశ్వసించి గెలిపించిన న్యాయవాదులందరికీ ఆకుల మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## ముస్లీం సోదర, సోదరీమనులకు రంజాన్ తోఫాలు పంపిణీ



**కీసర, మార్చి 14, (నినాదం) :** కీసర సర్కిల్, నాగారం డివిజన్ మజీద్ లో ముస్లీంలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ముజీ వుద్దీన్, నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు పంగ హరిబాబు, మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అశోక్ గౌడ్, నాయకులు కొండల్ రెడ్డి, సతీష్ గౌడ్, జీవన్ రెడ్డి, పర్వత్ రెడ్డి, మంచాల ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



**వికారాబాద్, మార్చి 14(నినాదం ):** జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం ఏక్ మామిడి గ్రామంలో శనివారం మైనార్టీ సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ళ శాసనసభ్యులు కాలె యాదయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య ముస్లిం సోదరులకు రమజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేసి, ఐక్యత సోదరభావంతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## రంజాన్ అతిపెద్ద పండుగ

- మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, మార్చి 14 (నినాదం):** ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ అతిపెద్ద పండుగని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి లో జామ మజీద్ లో రంజాన్ తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్,హాఫీజుల్లా, శోభన్, దేవేందర్, లోకేష్, యాదగిరి, లింగారెడ్డి, అంజయ్య, పాల్గొన్నారు.

# జిల్లాలో మూడు కేజీబీవీల ఎంపిక

**కేజీబీవీల్లో పేద విద్యార్థులకు జేఈఈ, నీట్, లాసెట్ తదితర ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ**

**ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక**

**నాగర్ కర్నూల్ కేజీబీవీల జిల్లా పర్యవేక్షణ అధికారిని ఇ.శోభారాణి**



**నాగర్ కర్నూల్, మార్చి 14 (నినాదం) :** ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో రాణించే అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ కార్యక్రమాన్ని అమలు చేయనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లాలో ప్రస్తుతం మొత్తం 20 కేజీబీవీలు ఉన్నాయి. ఈ విద్యాలయాల్లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాబోధన జరుగుతోంది. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, వంటి కోర్సులు అందుబాటులో ఉండగా, సుమారు 6262 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆర్థికంగా బలహీన వర్గాల విద్యార్థులే. కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల్లో లభించే స్థాయి బోధనను ఈ విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెడుతోంది.ఈ నేపథ్యంలో బిజినపల్లి కేజీబీవీలో సిఎల్ఏటి, వెల్దండ కేజీబీవీలో నీట్, నాగర్ కర్నూల్ కేజీబీవీలో ఐఐటి/జేఈఈ శిక్షణ కోర్సులతో నాగర్ కర్నూల్ జిల్లాలో మూడు కేజీబీవీలను ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ఎంపిక చేశారు. ఈ కేంద్రాల్లో విద్యార్థులకు ఇంటర్మీడియట్ చదువుతో పాటు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు సంబంధించి నిపుణుల ద్వారా ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. జేఈఈ, నీట్, ఎప్సెట్, లాసెట్, అగ్రికల్చర్, సీఏ వంటి కోర్సులకు సంబంధించి విద్యార్థులను సిద్ధం చేయనున్నారు.ఎంపికైన కేజీబీవీల్లో ప్రత్యేకంగా కోర్సుల వారీగా శిక్షణ అందించనున్నారు. ఒక కేజీబీవీలో ఐఐటీ, జేఈఈ పరీక్షలకు సంబంధించి శిక్షణ ఇవ్వగా, మరో కేజీబీవీలో నీట్, ఎప్సెట్, అగ్రికల్చర్ వంటి ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఉంటుంది. మరో కేజీబీవీలో కామన్ లా ఎంట్రెన్స్ టెస్ట్ (లాసెట్)కు సంబంధించి శిక్షణ అందించనున్నారు. దీనివల్ల విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న కోర్సుల్లో ముందుకు వెళ్లేందుకు మరింతగా మార్గం సుగమం అవుతుంది. ఈ కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన గ్రంథాలయ సదుపాయం, స్టడీ మెటీరియల్, డిజిటల్ లెర్నింగ్ సౌకర్యాలు, ఎన్సీసీ, ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించి, ఆయా విషయాల్లో అనుభవం ఉన్న విషయ పరిజ్ఞానం ఉన్న నిపుణులను నియమించి బోధన అందించనుంది. విద్యార్థులు పూర్తి స్థాయిలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ప్రత్యేక అకడమిక్ ప్రణాళికను అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమం కింద ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు రాత పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. పదో తరగతి పరీక్షలు పూర్తి చేసిన విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తుల స్వీకరణ మార్చి 16 నుండి ప్రారంభమై ఏప్రిల్ 15 వరకు కొనసాగుతుంది. అనంతరం మే 5న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. రాత పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి ఆయా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాల్లో ప్రవేశం కల్పించనున్నారు.
ఎంపికైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణను సమగ్రంగా అందించనున్నారు. విద్యార్థులు మహబూబ్ నగర్, హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లకుండా నాగర్ కర్నూల్ జిల్లాలోనే నాణ్యమైన కోచింగ్ పొందే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యలో మంచి స్థాయికి చేరుకోవాలని అధికారులు సూచించారు.

**రాత పరీక్ష ద్వారా ఎంపిక..**

ప్రభుత్వం జిల్లాలోని మూడు కేజీబీవీలను YIIoE (యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్)ఎంపిక చేసింది. వీటి లో జేఈఈ, నీట్, లా సెట్ తదితర ప్రవేశ పరీక్షలకు గాను విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఉంటుంది. రాత పరీక్షల ద్వారా విద్యార్థు లను ఎంపిక చేయడం జరుగుతుంది. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

## తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

- ఒంటిపూట బడుల నేపథ్యంలో విద్యార్థుల భద్రతపై నిఘా అవసరం
- నల్లబెల్లి ఎస్ఐ వి. గోవర్ధన్ సూచనలు




**నల్లబెల్లి, మార్చి 14 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం వేసవి కాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో త్వరలో ప్రారంభం కానున్న ఒంటిపూట బడుల సమయంలో విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని నల్లబెల్లి ఎస్ఐ వి. గోవర్ధన్ సూచించారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా విద్యార్థులు చెరువులు, కుంటలు, కాలువలు వంటి నీటి వనరుల వద్ద ఈతకు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై కచ్చితంగా నిఘా పెట్టి, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వేసవి సెలవులు లేదా ఒంటిపూట బడుల సమయంలో పిల్లలు స్నేహితులతో కలిసి నీటి వనరుల వద్దకు వెళ్లే ఘటనలు తరచుగా చోటు చేసుకుంటాయని చెప్పారు. అలాంటి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో తల్లిదండ్రులు పిల్లలకు ముందుగానే అవగాహన కల్పించాలని సూచించారు. చిన్నపిల్లలు ఒంటరిగా బయటకు వెళ్లకుండా చూడటం, వారి సమయాన్ని పర్యవేక్షించడం అవసరమని వివరించారు. మైనర్ పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలు ఇవ్వకూడదని ఆయన హెచ్చరించారు. చట్టప్రకారం మైనర్‌లు వాహనాలు నడపడం నేరమని, అలాంటి సందర్భాల్లో పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. మైనర్‌లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపైనా చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.విద్యార్థుల భద్రత, ఆరోగ్యం పరిరక్షణలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత ముఖ్యమని ఎస్ఐ గోవర్ధన్ పేర్కొన్నారు. పిల్లలకు ట్రాఫిక్ నియమాలు, నీటి వనరుల వద్ద ఉండే ప్రమాదాల గురించి అవగాహన కల్పించి, బాధ్యతాయుతంగా ప్రవర్తించేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. వేసవి కాలంలో పిల్లలు సురక్షితంగా ఉండేలా తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా కార్తీక్ గౌడ్ - సాయి రచన వివాహం



**నల్లబెల్లి, మార్చి 14 (నినాదం):** వరంగల్ జిల్లా నర్సంపేట చెన్నారావుపేట మండలం ఈనాడు రిపోర్టర్ దొంతి సుమన్, దొంతి సంతోష్, దొంతి సతీష్ గౌడ్‌ల సోదరుడు, దొంతి సులోచన--శ్రీనివాస్ గౌడ్‌ల కుమారుడు కార్తీక్ గౌడ్ వివాహం నర్సంపేట మండలం ద్వారకపేట గ్రామానికి చెందిన గౌడ సంఘం సభ్యులు బూర్గు స్వరూప--కట్టయ్య గౌడ్‌ల కుమార్తె సాయి రచనతో శనివారం ఘనంగా జరిగింది. నర్సంపేట పట్టణంలోని శ్రీ ద్వార కన్వెన్షన్ హాల్‌లో బంధుమిత్రులు, ఆహ్వానితుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా వివాహ వేడుకలు నిర్వహించారు. మంగళవాద్యాల నడుమ వేద మంత్రోచ్చారణల మధ్య వధూవరులు ఒక్కటయ్యారు. కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు ఆశీస్సులు అందించారు. వివాహ వేడుకలు సాంప్రదాయ పద్ధతుల్లో వైభవంగా జరగడంతో కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితంఆనందంగా, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. వరంగల్ జిల్లా గోపా నాయకులు గూని సాంబయ్య గౌడ్, దూపటి సుమన్ గౌడ్, గోపగాని నాగరాజు గౌడ్, గోపగాని చరణ్ గౌడ్, ధోనికెల వెంకట్ గౌడ్, గాదెగోని కుమార్ గౌడ్, బూర్గు సాంబయ్య గౌడ్ తదితరులు కార్యక్రమానికి హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్దలు నూతన దంపతులను ఆశీర్వదిస్తూ వారి కుటుంబ జీవితం అభివృద్ధితో ముందుకు సాగాలని కోరుకున్నారు.

## మరణానంతరం కూడా మానవత్వం చాటిన మొండికుంట యువకుడు

- అవయవదానంతో జీవితాలను వెలిగించిన సంగు కిరణ్
- గ్రామంలో విషాదం...
- కిరణ్ సేవా భావానికి నివాళులు



**అశ్వాపురం, మార్చి14(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలం, మొండికుంట గ్రామానికి చెందిన యువకుడు సంగు కిరణ్ అకాల మృత్యువుతో ప్రాణాలు కోల్పోయినా తన అవయవదానంతో మరొకరికి నూతన జీవితం ప్రసాదించి మానవత్వానికి గొప్ప ఉదాహరణగా నిలిచాడు. చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోయిన కిరణ్ చూపిన ఈ గొప్ప మనసు గ్రామస్తులను మాత్రమే కాక సమాజాన్ని కూడా కదిలిస్తోంది.తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జీవన పోరాటం సాగించిన కిరణ్ చివరకు ప్రాణాలు కోల్పోయాడు. అయితే కుటుంబ సభ్యుల సమ్మతితో అతని అవయవాలను దానం చేయడంతో అవి అవసరమైన వారికి అందించి వారికి కొత్త జీవితం లభించింది. దీంతో కిరణ్ మానవతా విలువలను నిలబెట్టిన యువకుడిగా గుర్తింపు పొందాడు.మొండికుంట గ్రామంలో కిరణ్ మరణ వార్తతో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామస్తులు, స్నేహితులు అతన్ని స్మరించుకుంటూ "వయసులో చిన్నవాడివైనా నీ పెద్ద మనసు మరెందరికో ఆదర్శం" అంటూ భావోద్వేగంతో నివాళులు అర్పిస్తున్నారు. అవయవదానం ద్వారా మరొకరికి నిండు జీవితం అందించిన సంగు కిరణ్ త్యాగం సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. గ్రామస్తులు "జోహార్ కిరణ్... జోహార్" అంటూ అతని సేవా భావాన్ని స్మరించుకుంటూ అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

## అక్రమ గ్యాస్ సిలిండర్లను పట్టుకున్న ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి



**చేగుంట, మార్చి 14 ( నినాదం) :** చేగుంట మండల కేంద్రంలో పలు దుకాణాలలో పలు ధాబాలలో 99 ప్రజా పాలన కార్యక్రమం లో భాగంగా శనివారం నాడు స్థానిక ఎస్సై చైతన్య కుమర్ రెడ్డి పలు శాఖల అధికారులు ఆధ్వర్యంలో అక్రమంగా హెచ్ పి సిలిండర్లు ప్రజలకు ఇయ్యవలసిన భాగంగా తనిఖీలు చేయడంతో పట్టుపడ్డాయి అనంతరం వ్యాపారం చేసుకునే యజమానులు కమర్షియల్ సిలిండర్లు వాడకపోవడంతో ప్రజలు వాడవలసిన హెచ్పి సిలిండర్, భారత్ గ్యాస్ సిలిండర్, కొరత ఏర్పడిందని ప్రజలు విపరీతంగా పలు విమర్శలు రావడంతో ఇప్పటికైనా వ్యాపార యజమానులకు పలు ధాబా యజమానులకు అలా వాడకూడదని తెలిపారు

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు

- ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ
- రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**అశ్వాపురం, మార్చి 14(నినాదం):** అశ్వాపురం మండలంలోని జామా మసీదులో పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఇఫ్తార్ విందులో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసిన ఎమ్మెల్యే వారికి రమజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో సౌహార్దం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఓరుగంటి భిక్షమయ్య, గాదె కేశవరెడ్డి, ఊసా అనిల్ కుమార్, ఓరుగంటి రమేష్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, లంకమల్ల కొండలరావు, సర్పంచ్ బానోతు సదర్లాల్, ఉపసర్పంచ్ హర్షా నాయక్, సోడే వెంకటేశ్వర్లు, తెల్లం వీరభద్రం, ఎస్కే ఖదీర్, గొల్లపల్లి నరేష్, తాటి రాంబాబు, రావులపల్లి నరసింహారావు, కోలా శశికాంత్, ఊకె సత్యనారాయణ, తోట విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## చేగుంటలో మొబైల్ షాప్ ప్రారంభం



**చేగుంట, మార్చి 14 ( నినాదం) :** చేగుంట మండల కేంద్రంలో ఎస్ వి ఫోన్ దుకాణం ముఖ్య అతిథిగా పాల్గొని దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేగుంట సర్పంచ్ సంద్రంగు స్రవంతి గార్ల ఆధ్వర్యంలో ప్రారంభం చేశారు అనంతరం ఈ కార్యక్రమంలో చేగుంట ఎఎంసి ఛైర్మెన్ తాడేం వెంగళరావు చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ నాయకులు వివిధ గ్రామ సర్పంచ్ లు ఉపసర్పంచ్ లు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## హైబ్రిడ్ కూరగాయల విత్తనాల పంపిణీ



**ధర్మారం మార్చి 14 (నినాదం):** మండలంలోని బొమ్మారెడ్డిపల్లి గ్రామములో ఎండాకాలం కూరగాయల సాగు ను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఉద్యాన శాఖ వారు ఐదు రకాల కూరగాయల విత్తనాలు అనగా 3 గ్రాముల టమాటా 5 గ్రాముల మిర్చి,15 గ్రాములబెండ, 25 గ్రాముల పాలకూర, తోటకూర గింజలను 20 మంది రైతులకు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ రాజకుమార్ దార గారు , ఉద్యాన విస్తరణ అధికారి మహేష్, రైతులు మహిపాల్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, కొమ్ము కుమార్ పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం 15 మార్చి 2026

## విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి



**గద్వాల ప్రతినిధి మార్చి 14 (నినాదం):** విద్యార్థినీలు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో విద్యార్థునీలకు నాణ్యమైన విద్యను మంచి ఆహారాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఎక్కువమంది 500 కు పైగా మార్కులు సాధించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి నుషిత, మైనారిటీ సంఘ నేత అతికూరు రెహమాన్, ప్రిన్సిపల్ భవాని, తదితరులు పాల్గొన్నారు.



## మత సామరస్యానికి ప్రతీక రంజాన్



**మంచిర్యాల, మార్చి 14(నినాదం):** మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా కొక్కిరాల రఘుపతి రావు గారి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో నస్పూర్ లో ముస్లీం సోదరీమణులకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ముస్లీం సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## సమస్యల పరిష్కారానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**మంచిర్యాల మార్చి 14(నినాదం):** పరిసరాల పరిశుభ్రత లో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 37,55,14 డివిజన్లలో పర్యటించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్లలో పరిశుభ్రత పారిశుద్ధ్యం, ఆరోగ్యం తదితర అంశాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని చెప్పారు..అనంతరం మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి మీ ఎటువంటి సమస్యలు ఉన్న మీ అందరికీ నేనున్నాను అని భరోసా ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ గారు, మేయర్ ధర్ని మధుకర్ గారు, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్ గారు, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్‌డ్ సర్వేయర్ల సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతాం

### -ఎమ్మెల్యే ఏలేటి మహేష్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, మార్చి 14.(నినాదం):** విధివిధానాలు లేక ఇబ్బందులు పడుతున్న లైసెన్స్‌డ్ సర్వేయర్ల పక్షాన అసెంబ్లీలో ప్రభుత్వంపై పోరాడుతామని నిర్మల్ ఎమ్మెల్యే, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా లైసెన్స్‌డ్ సర్వేయర్ల కమిటీ సభ్యులు ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా లైసెన్స్‌లు పొంది, విధుల్లో చేరిన తమకు మండలాల్లో ఎటువంటి పని కల్పించడం లేదని, వేతనాలు కూడా చెల్లించడం లేదని సర్వేయర్లు వాపోయారు. దీనిపై ఏలేటి స్పందిస్తూ.. ఉన్నత విద్యావంతులతో ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయించుకోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పష్టమైన వైఖరి ప్రకటించి, వేతనం చెల్లించాలన్నారు. లేనిపక్షంలో సర్వేయర్ల సమస్యలను అసెంబ్లీ వేదికగా లేవనెత్తుతామని ఆయన హెచ్చరించారు

# వినియోగదారుడే రాజు.. హక్కుల పరిరక్షణకు అవగాహన అత్యవసరం

**-64వ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం శుభాకాంక్షలు**

**-వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ పూదరి శ్యామ్ కుమార్**



**కొత్తగూడెం, మార్చి14(నినాదం)** మార్చి 15న జరుపుకునే 64వ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా వినియోగదారులందరికీ వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ పూదరి శ్యామ్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని తెలిపారు. మార్కెట్లో వస్తువులు, సేవలు కొనుగోలు చేసే ప్రతి వ్యక్తి ఒక వినియోగదారుడేనని, వారికి నాణ్యమైన వస్తువులు పొందే హక్కుతో పాటు సరైన ధర, సరైన సమాచారం తెలుసుకునే హక్కు కూడా ఉందని అన్నారు. వినియోగదారుల హక్కులను రక్షించేందుకు ప్రభుత్వం అనేక చట్టాలు, నిబంధనలు అమలు చేస్తోందని, అయినప్పటికీ వినియోగదారులు మోసపోకుండా ఉండాలంటే అవగాహన పెంపొందించుకోవడం అవసరమని సూచించారు. ఎవరైనా మోసపోయామని భావించినప్పుడు వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించి న్యాయం పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే వినియోగదారులు కొన్ని ముఖ్యమైన విషయాలను ఎప్పుడూ గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. వస్తువులు కొనుగోలు చేసే సమయంలో బిల్లు తప్పనిసరిగా తీసుకోవడం, ఉత్పత్తులపై తయారీ తేదీ, గడువు తేదీ (ఎక్స్పైరీ డేట్), ఎం.ఆర్.పి వంటి వివరాలను పరిశీలించడం అవసరమని అన్నారు. నకిలీ ఉత్పత్తులు, తక్కువ నాణ్యత కలిగిన వస్తువులపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ కొనుగోళ్ల సమయంలో కూడా విశ్వసనీయమైన వెబ్‌సైట్లు లేదా యాప్‌లను మాత్రమే ఉపయోగించాలని, తెలియని లింకులు లేదా ఆకర్షణీయమైన ఆఫర్లకు మోసపోవద్దని తెలిపారు. ఎవరైనా మోసం జరిగినట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు లేదా వినియోగదారుల హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రతి వినియోగదారుడు తన హక్కులను తెలుసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే సమాజంలో న్యాయం, పారదర్శకత పెరుగుతాయని పూదరి శామ్ తెలిపారు. ఈ నేపథ్యంలో మార్చి 15 ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ వినియోగదారుల హక్కులను గౌరవిస్తూ, వాటి పరిరక్షణకు కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు బిసి భవన్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## 19 లక్షలు రికవరీ చేయాలి

**నాగర్ కర్నూల్ మార్చి 14 (నినాదం) :** తాడూరు మండలం పాపగల్ గ్రామంలో బాల్ రెడ్డి గ్రామ కంఠం భూమిని 19 లక్షలకు అమ్ముకున్న డబ్బును రికవరీ చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. తాడూరు మండలం గ్రామంలో పాపగల్ గ్రామంలో గ్రామకంఠభూమి అమ్ముకుంటున్న జగదీశ్వర్ రెడ్డి దోమ రవీందర్ రెడ్డి మీలవట్ల రామేశ్వర్ రెడ్డి మరియు బాల్ రెడ్డి గ్రామకంఠశీ భూమి 6 మందికి 19 లక్షలకు అమ్ముకున్న బాల్రెడ్డి పై చర్య తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వ భూమిని అప్పనంగా సొంత భూమి లాగా ఇతరులకు అమ్ముకోవడం సరైనది కాదని వెంటనే రెవెన్యూ అధికారులు పంచాయతీరాజ్ అధికారులు స్వాధీనం చేసుకొని నిరుపేదలకు ఇళ్లస్థలాల కోసం కేటాయించాలన్నారు గత ప్రభుత్వంలో సర్పంచ్ గా ఉన్న సువర్ణ బుచ్చిరెడ్డి దళితుల గ్రామకంఠశీ భూమిని క్రీడా ప్రాంగణం ఏర్పాటు కు వినియోగించారని జగదీశ్వర్ రెడ్డి రవీందర్ రెడ్డి రామేశ్వర్ రెడ్డి లపై చట్టపరంగా చర్యలు తీసుకొని నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరారు సంవత్సరాల నుండి గ్రామ కంఠభూమిని అగ్రకులాల వారు ఇతరులకు విక్రయిస్తున్నారని తక్షణమే అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని లేదంటే నిరుపేద దళితులతో కలెక్టరేట్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులుజోగు వెంకటేష్ బొల్లెపోగు బలరాజ్ జగన్ కావలి చిన్న రాములు వజ్జ రాములు చీకొండ్రా మైలారం చీకొండ్రా శివ మల్లేష్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షల పట్ల ఆందోళన చెందవద్దు



**నిర్మల్ ప్రతినిధి, (ముధోల్) మార్చి 14.(నినాదం):** విద్యార్థులు పరీక్షల పట్ల ఆందోళన చెందవద్దని అష్టా గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ సూచించారు. శనివార్ మండలంలోని అష్టా గ్రామంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రానికి వచ్చిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ హార్దిక స్వాగతం పలికారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయం, ఆందోళన లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. కష్టపడి చదివిన విషయాలను నమ్మకంతో రాస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదవ తరగతి ఒక ముఖ్యమైన మలుపు అని, ఈ పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచి తమ తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పరీక్షల సమయంలో విద్యార్థులు ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలని, సమయపాలన పాటిస్తూ ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సురుగుల సావిత్ర కోటయ్య, సూపరింటెండెంట్ గీత, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ చంద్రశేఖర్ చారి, మండల విద్యాశాఖ అధికారి రమణ రెడ్డి, ఇన్విజిలేటర్లు మల్లారెడ్డి, రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# తొలిరోజు తెలుగు పరీక్షా ప్రశాంతం

**-మన్ననూర్‌లో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**నాగర్ కర్నూల్ మార్చి 14 (నినాదం)** నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. 60 కేంద్రాల లో నిర్వ హించిన పరీక్షల్లో 10651 మంది విద్యార్థులకుగాను 10630 మంది పరీక్షలు రాశారు. 21 మంది విద్యా ర్థులు గైర్హాజరయ్యా రని, తొలిరోజు తెలుగు పరీక్షకు 98.80% హాజరు శాతం నమోద యిందని డీఈఓ రమేష్‌కుమార్ తెలిపారు. అదేవిధం గా ఇదివరకు పరీక్షల్లో తప్పిన ప్రైవేట్ విద్యార్థులు 5 మందికి గాను, నలు గురు విద్యార్థులు హాజరు కాగా ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. 60 కేంద్రా లలో పరీక్షలు నిర్వహించారు. తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగి శాయని డిఇఓ రమేష్ కుమార్ అన్నారు. శనివారం అమ్రాబాద్ మండలం మన్ననూరు సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గు రుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలిం చారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. తాగునీరు, వైద్యశిబిరాన్ని పరిశీ లించి, సిబ్బందికి సూచనలు, సల హాలు ఇచ్చారు. తొలిరోజు పరీక్షకు హాజరైన విద్యార్థుల హాజరు పై కలెక్టర్ ఆరా తీశారు. పరీక్షా కేంద్రంలో 208 విద్యార్థులకు గాను 207 మంది హాజ రయ్యారని ఒక విద్యార్థి గైర్హాజర య్యారని సి ఎస్, కలెక్టర్కు తెలిపారు. విద్యార్థి నేటి తొలి పరీక్షకు గైర్హాజర్ గల కారణా లను తెలుసుకోవాలని, సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు పరీక్ష లకు గైర్హాజర్ కాకుండా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సి ఎస్, డిఓ లను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 34 పరీక్ష కేంద్రాలను అధికారులు తొలిరోజు తనిఖీలు చేసినట్లు డీఈవో తెలిపారు. డీఈవో రమేష్ కుమార్ పాలెం, నాగర్ కర్నూల్ లో రెండు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పరీక్ష ప్రక్రియను పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 34 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు డిఇఓ తెలిపారు. తొలి రోజు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని డిఈవో రమేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

## నవమి ఏర్పాట్లకు సిఎస్ఆర్

# సంస్థల సహకారం అవసరం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి14(నినాదం):** భద్రాచలంలో ఈ నెల 27న నిర్వహించనున్న శ్రీరామ నవమి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎసఆర్) సంస్థల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో వివిధ సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీసీ, నావా లిమిటెడ్, కేటీపీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, సింగరేణి, టీజీ గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు గతంలో అందించిన సహకారం, ఈ సంవత్సరం అందించనున్న సహాయంపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాచలంలో జరిగే శ్రీరామ నవమి వేడుకలకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారని తెలిపారు. భక్తులకు తాగునీరు, అన్నదానం, వసతి, పారిశుద్ధ్యం వంటి అవసరమైన సౌకర్యాలు మెరుగ్గా కల్పించేందుకు సిఎసఆర్ సంస్థలు తమవంతు సహకారం అందించాలని కోరారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈఓతో సంప్రదించి అవసరమైన ఏర్పాట్ల వివరాలను సేకరించాలని ముఖ్య ప్రణాళిక అధికారి (సీపీఓ) సంజీవరావును ఆదేశించారు. ఆ అవసరాల మేరకు సి ఎస్ ఆర్ సంస్థల సహకారాన్ని సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, వివిధ సంస్థల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ యూత్ వాలీబాల్ పోటీలకు ఎంపిక



**ఆర్మూర్, మార్చి 14 ( నినాదం):** జాతీయస్థాయి యూత్ వాలీబాల్ పోటీలకు కమ్మర్ పల్లి మండల కేంద్రంకు చెందిన విద్యాసాయి హైస్కూల్ పూర్వ విద్యార్థి నానం. నాగశేషు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఏనుగు గంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థి ఈనెల 14 నుంచి 20 వరకు ఒడిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో జరిగే జాతీయస్థాయి యూత్ వాలీబాల్ పోటీల్లో పాల్గొంటాడని పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన నాగశేషును వాలీబాల్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.వి. హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేశ్ గౌడ్, సర్పంచ్ కొత్తపల్లి హారిక, ఉపసర్పంచ్ అశోక్, కమ్మర్ పల్లి వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు ఉట్నూర్ చైతన్య, విక్రమ్, అజారొద్దీన్ ఉపాధ్యాయబృందంఅభినందించారు.

## లింగమూర్తి మరణం తీరని లోటు



**మంచిర్యాల, మార్చి 14(నినాదం):** సిపిఐ నాయకుడు లింగమూర్తి మరణించారన్న వార్త దిగ్భ్రాంతిని కలగజేసిందని, ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెన శంకర్ పేర్కొన్నారు. శనివారం లింగమూర్తి గారి భౌతికకాయానికి సిపిఐ పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగమూర్తి గుండెపోటుతో మృతి చెందడం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా నాయకుడిగా, మాజీ ఎంపీటీసీగా ప్రజల్లో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేశాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామడుగు లక్ష్మణ్, మేకల దాసు, లింగం రవి, ఏఐటియుసి యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీరభద్రయ్య యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా పాల్గొన్నారు

## రంజాన్ తోఫా పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నూర్ మార్చి 14(నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు చెన్నూర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు చెన్నూరు మండలంలోని అక్కేపల్లి, లంబాడిపల్లి, కిష్టంపేట గ్రామాల్లోని మైనారిటీలకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన నాయకులు రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ తోఫా పంపిణీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక మంత్రి వివేక్ వెంకటస్వామి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీలు కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

## రూ.1.83 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**-కేజీబీవీ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,**



**నిర్మల్ ప్రతినిధి, (లక్ష్మణ్ చందా):** లక్ష్మణ్ చందా మండలం కేంద్రంలో రూ.40 లక్షలతో (నాలుగు) భవనాల నిర్మాణానికి, రూ. 40 లక్షలతో (నాలుగు) వర్కింగ్ షెడ్ ల నిర్మాణానికి, రూ.60 లక్షలతో 5 అంగన్వాడీ భవనాల నిర్మాణానికి, రూ. 10 లక్షలతో స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి, రూ.30 లక్షలతో ధాన్యం నిలువ గోదాంకు, రూ. 3 లక్షలతో రాజ మాదిగ సంఘ భవన నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్ ను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మండల అధ్యక్షులు చిన్నయ్య, గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు, మాజీ ఎంపీపీ అడ్వాల రమేష్ , మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి, ఉపసర్పంచ్ వర్ద రవి, నాయకులు రంజిత్, సురేష్, రవీ, పోశెట్టి,తో పాటు మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు, జిల్లా మండల అధికారులు, గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం 15 మార్చి 2026

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



కొత్తగూడెం, మార్చి14(నినాదం)

కొత్తగూడెం పట్టణంలోని ఏ పవర్ హౌస్ బస్తికి చెందిన మేకల రాజేష్ – మమత దంపతుల ఏకైక కుమారుడు శ్రావణ్ కుమార్ పూజిత వివాహ వేడుక ఈరోజు ముచ్చర్ల గ్రామంలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, మాజీ కొత్తగూడెం మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు ఎండీ యాకుబ్, కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు ఎండీ గౌసుద్దీన్, కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ నాయకులు వసకుల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరంజీవి తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## సుమేర్ మరణం చాలా బాధాకరం



**చింతపల్లి, మార్చి 14 ( నినాదం) :**

మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ఎండి. రంజాన్ కుమారుడు ఎండి. సుమేర్ మరణం చాలా బాధాకరమని బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సుమేర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎల్లంకి అశోక్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లంకి చంద్రశేఖర్, మండల మైనార్టీ నాయకుడు ఎండి. ఖాలేద్ , పిల్లి వెంకన్న, ఓ. రమేష్, మాజీ ఉపసర్పంచ్ సలీం పాషా, ఉప్పల యాదయ్య, జావీద్, తదితరులు ఉన్నారు.

## గట్టు లక్ష్మి మైసమ్మ తల్లి ఆలయంలో కంకణాల పూజలు



**చింతపల్లి, మార్చి 14(నినాదం) :**
మండల కేంద్రంలోని శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ మాత ఆలయంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకటరెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని అన్నారు. అనంతరం నిర్వాహకులు శాలువాతో వెంకటరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేన్యతండ గ్రామ సర్పంచ్ రమావత్ కొండల్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్,రమావత్ మాంత్య నాయక్,మాదగోని కృష్ణ గౌడ్, రమావత్ శ్రీను నాయక్, ఉడుత శంకరయ్య,మెరిక సత్తి,కలగోని రజిని కాంత్,ఆలయ నిర్వాహకులు గండికోట చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన శివ కళ్యాణి...



**కోదాడ,మార్చి 14(నినాదం):**
కోదాడ మండలం రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన కాలతిరిపి శివ కళ్యాణి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. ప్రొఫెసర్ నాయుడు అశోక్ పర్యవేక్షణలో "హోంలెస్ ఇన్ హోమ్ ల్యాండ్: మాపింగ్ అండ్ సిటిజన్‌షిప్ రైట్స్ తెలంగాణలో అంతర్గతంగా స్థానచ్యుతులైన ఆదివాసీలపై సమగ్ర అధ్యయనం" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఈ పట్టా లభించింది. ఈ సందర్భంగా తన తల్లిదండ్రులు కాలతిరిపి పాపయ్య, అంజమ్మ మరియు అన్నయ్యలు రాజశేఖర్, నాగమల్లేష్ అందించిన ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగం సాధించి సమాజానికి సేవ చేయాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## ఆటో ఢీకొని విద్యార్థికి తీవ్ర గాయాలు



**వలిగొండ, మార్చి 14 (నినాదం):**
ఆటో, బైక్ ఢీకొని విద్యార్థికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని రెడ్లరేపాక సమీపంలో శనివారం చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన వనగంటి శివరాం ఇతను స్థానిక డెల్టా స్కూల్ లో 10 వ తరగతి చదువుచున్నాడు. శనివారం ఇతడు పరీక్ష వ్రాయడానికి వలిగొండకు వస్తున్న క్రమంలో రెడ్లరేపాక సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటో ప్రమాదవశాత్తు ఢీ కొట్టడంతో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 కు సమాచారం ఇవ్వడంతో అతని చికిత్స నిమిత్తం భువనగిరి ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.

# డ్రగ్స్‌పై యుద్దానికి సమాజమంతా కలిసిరావాలి

**యువతే లక్ష్యంగా మత్తు ముఠాలు**

**సరదాగా మెదలైన చెడు అలవాట్లతోనే జీవితాలు నాశనం..**

**కెఎల్ఆర్ కాలేజీ ఆఫ్ ఫార్మసీలో "పిల్లల భద్రత డ్రగ్స్‌కు అడ్డుకట్ట" అవగాహన కార్యక్రమం**

**5వ డివిజన్ కార్పొరేటర్ నూకల సరిత రంగారావు ఆధ్వర్యంలో ఏర్పాటు..**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిసి ప్రెసిడెంట్ దేవి ప్రసన్న, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, డిఎస్పీ**





**పాల్వంచ నినాదం :**
డ్రగ్స్ అనే సామాజిక మహమ్మారి యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకర పరిస్థితులు సృష్టిస్తోందని, దీన్ని అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం సమాజం మొత్తం బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కెఎల్ఆర్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ లో "పిల్లల భద్రత డ్రగ్స్‌కు అడ్డుకట్ట" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం 5వ డివిజన్ కార్పొరేటర్ నూకల సరిత రంగారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొని డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలు, దుష్ప్రభావాలు, వాటిని ఎలా అరికట్టాలనే అంశాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిసిసి అధ్యక్షులు తోట దేవీ ప్రసన్న మాట్లాడుతూ.. యువతే దేశ భవిష్యత్తు అని, సమాజాన్ని ముందుకు నడిపించే శక్తి విద్యార్థులదేనని అన్నారు. అయితే డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత జీవితాలను నాశనం చేసే ప్రమాదం ఉన్నందున విద్యార్థులు వాటి నుంచి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందితే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా సమాచారం అందించవచ్చని, వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని చెప్పారు. డ్రగ్స్ వ్యాపారాన్ని అరికట్టడంలో యువత, ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం కార్పొరేటర్ నూకల సరిత రంగారావు మాట్లాడుతూ, ఇటీవల కాలంలో యువతను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాల వ్యాపారం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డ్రగ్స్ వంటి అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. చదువు, క్రీడలు, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. అలాగే ఎక్కడైనా డ్రగ్స్‌కు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా, సమాచారం తెలిసినా వెంటనే ప్రభుత్వ హెల్ప్‌లైన్ 1908కు తెలియజేయాలని సూచించారు. సమాచారం అందించిన వారికి తగిన పారితోషిక ప్రోత్సాహకం ఇవ్వబడుతుందని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అదేవిధంగా 8712 671111 వాట్సాప్ నెంబర్ ద్వారా కూడా సమాచారం అందించవచ్చని తెలిపారు. కెఎల్ఆర్ కాలేజీ చైర్మన్ కె. నాగమణి, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె. సుజాత, పాల్వంచ సీఐ సతీష్ పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా కార్పొరేటర్లు సీరపు సుగుణ, భవిత, నరేష్, కొత్వాల విమలాదేవి, డి. మణి, బాలు నాయక్, పైడిపల్లి జయలక్ష్మి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తిక్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, ఐఎన్టీయూసి కొత్తగూడెం ఏరియా సెక్రటరీ రజాక్, పాల్గొన్నారు.

## చెప్పుకోండి మేము భయపడం ఇలాగే నడిపిస్తాం!



**చేగుంట మార్చ్ 13 (నినాదం)** చేగుంట ఉమ్మడి నూతనంగా ఏర్పడ్డ మాసాయిపేట మండలం పరిధిలోని బెల్టు షాపుల దందా గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్నట్లు స్థానికుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలు కఠినంగా ఉన్నప్పటికీ గ్రామాలు, కాలనీలలో అక్రమంగా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నట్లు సమాచారం. అధికారికంగా మద్యం దుకాణాలు ఉన్నప్పటికీ కొన్ని ఇళ్లలో, అలాగే ఉద్యోగాలు చేస్తున్న వారి ఇండ్లలో చిన్న చిన్న కిరాణా దుకాణాల్లో బెల్టు షాపులు నడుస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. బెల్ట్ షాపులు రాత్రి 12 గంటల వరకు నడిపిస్తున్నట్లు సమాచారం అలాగే ఎక్సైజ్ జ్ అధికారులకు తెలిపిన గాని మళ్లీ ఇతడు ఫోన్ చేశాడని వారికి తెలిపారు ఎంతవరకు సమంజసం ఎవరు గంజాయి ఎవరు మత్తు పదార్థాలు అమ్ముతారు గ్రామాలలో అన్ని ఎక్సైజ్ అధికారులకు తెలుసు కానీ నిమ్మకు నీరెత్తినట్లు నెల దాటిన నాలుగు రోజుల తర్వాత నామమాత్రానికి గ్రామంలో పర్యటించి వ్యాపారస్తులకు ఫోన్ల ద్వారా ఒక చోటు ఏర్పరచుకొని వారితో మాట్లాడి తిరిగి వెళ్ళిపోతారు పై అధికారులకు తెలవకుండా వెళ్లినట్లుగా లొకేషన్ పెట్టి వారి బాధ్యత అయిపోయిందని వెళ్లిపోతారు అనంతరం ఈ మండలాల్లో బీహార్ చత్తీస్గడ్ ఒరిస్సా బెంగాల్ అస్సాం నేపాల్ ఇతర రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో రావడం జరిగింది అదే అతనిగా భావించి ఒక్క రోజుకు వ్యాపారస్తులు సుమారు 20వేల నుంచి 50 వేల వరకు మద్యం బెల్ట్ షాప్ యజమానులు కొనుగోలు చేస్తున్నారు.రాత్రి వేళల్లో జోరుగా అక్రమ వ్యాపారం

ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఈ అక్రమ మద్యం వ్యాపారం ఎక్కువగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. కొంతమంది వ్యక్తులు మద్యం బాటిళ్లను పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి గ్రామాల్లోని మద్యం ప్రియులకు 'నైంటీ', 'క్వార్టర్'లుగా విక్రయిస్తూ అధిక లాభాలు పొందుతున్నారని సమాచారం. ఒక్కో బాటిల్‌పై అధిక ధరలు డీకే బాట మద్యం క్వాటర్ ఎక్కువగా వసూలు చేస్తూ బెల్టు దందాను లాభాల వ్యాపారంగా మార్చుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్ని గ్రామాలలో కల్తీ మద్యం కల్తీ కల్లు తాగి పిచ్చివాడిగా తిరుగుతున్నారు ఎన్నోసార్లు రామయంపేట ఎక్సైజ్ అధికారులకు తెలియపరచిన గాని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా కొత్తగా వచ్చిన కలెక్టర్ ప్రతిమా సింగ్ మద్యంపై అలాగే మత్తు పానీయాల పై దృష్టి పెట్టాలని స్త్రీల కుంకుమ కాపాడాలని గ్రామాలలో విజ్ఞప్తి చేస్తున్నారు

## కానిపర్తిలో కరెంటు మోటర్ల వైరు చోరీ



**కమలాపూర్ మార్చి 14 (నినాదం)** మండలంలోని కానిపర్తి గ్రామ శివారులోని ఎస్ ఆర్ ఎస్ పి కేనాల్ నుండి పంటలకు నీరు అందించడానికి, రైతులు ఏర్పాటు చేసుకున్న ,వ్యవసాయ కరెంట్ మోటర్ల కరెంటు వైర్ లను,శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లినట్లు గ్రామనికి చెందిన పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.ఆరుగాలం కష్టపడి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వరి పంట వేశామన్నారు.పంటనిండు పొట్టకు ఉన్న దశలో గుర్తు తెలియని వ్యక్తులు కాలువ వెంట ఉన్న 25మంది రైతులకు చెందిన మోటర్ల కరెంటు వైర్ ను ఎత్తుకెళ్లారని,ఒక్కో రైతుకుసుమారు రూ 3 వేలు మొత్తం రూ 75 వేల నష్టం వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.ఈ సంఘటనపై పోలీస్ అధికారులకు పిర్యాదు చేస్తామని, మాకున్యాయంజరిగే విదంగా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ఆప్తులను సంపాదించుకున్న వ్యక్తి విట్టా శ్రీనివాస్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 14 (నినాదం)** ఆస్తుల కంటే ఆప్తులనుసంపాదించుకోవడమే అసలైన జీవితమని, విట్టా శ్రీనివాస్ రెడ్డి అంతిమయాత్రకనులకు కట్టినట్లుగా చూపించిందంటూ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తనఅభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.శనివారం పెద్దమందడి మండలం అమ్మపల్లిగ్రామంలో విట్టా శ్రీనివాస్ రెడ్డి అంతిమయాత్రలో ఎమ్మెల్యే మేఘారెడ్డిపాల్గొని తన భుజాలపై శ్రీనివాస్ రెడ్డి పాడెను మోశారు. ఎంతో మంది మదిలోసుస్థిర స్థానం సంపాదించుకొని ప్రజా నాయకుడిగా పేరు పొంది అకస్మాత్తుగామృతి చెందడం బాధాకరంగా ఉందని ఆయన కన్నీళ్లు పెట్టుకున్నారు. విట్టా శ్రీనివాస్ రెడ్డి అంతిమయాత్రతో గ్రామంలో ప్రజలు జనసంద్రంగా మారారు

**శ్రీనివాస్ రెడ్డి పార్థీవ దేహానికి నివాళులు**

**–పాడే మోసి కన్నీటి పర్యంతమైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామబీఆర్ఎస్ నేత విఠా శ్రీనివాస్ రెడ్డి అంతిమయాత్రలో శనివారం మాజీమంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డిఅమ్మపల్లి శ్రీనివాస్ రెడ్డి పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించి కన్నీటి పర్యంతమై తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. పాడే మోసికడసారి నిరంజన్ రెడ్డి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు తపన పడిన వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి అని,ఆయన మృతి వ్యక్తిగతంగా తనకు, ప్రజలకు, పార్టీకి తీరనిలోటని అన్నారు.భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలిగించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నికల్పించాలని ఆకాంక్షించారు. అమ్మపల్లి శ్రీనివాస్ రెడ్డి అంతిమయాత్రకుపలు గ్రామాల అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొని దుఃఖసాగరంలో మునిగిపోయారు. నివాళులు అర్పించిన వారిలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి ఉన్నారు.

## పాడి పశువులకు టీకాలు వేసిన సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి



**చేగుంట మార్చి 14 (నినాదం) :** చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో పాడి పశువులకు టీకాలు వేసిన సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి సర్పంచ్ మాట్లాడుతూ పశువైద్యులు అధికారులు మా గ్రామంలో పశువులలి లిసురక్షణ కోసం వైద్య నిపులు ప్రత్యేకమైన దృష్టి పెట్టి మాలి గ్రామ ప్రజలు రైతన్నలకు పాడు పశువులకు లిఎప్పటికప్పుడు మండల స్థాయి వైద్యులు నెలకు రెండు వారాలు చొప్పునలి లిపశువులను పరీక్షించి తగిన ట్రీట్మెంట్ అందించాలనిలి పశువుల యజమానులకు అవగాహన కల్పించాలనిఅధికారులకు తెలిపారు సర్పంచ్ ఈ కార్యక్రమానికి హాజరైన పాడు పశువుల అధికారులు రాజిరెడ్డి,ప్రశాంత్ పశువుల యజమానులు దొడ్ల సురేష్ కర్రే కిషన్ పశువుల యాజమానులు పాల్గొని విజయవంతం చేశారు

## క్రీడా పాఠకుల ప్రవేశానికి మండల స్థాయి ఎంపికలు..



**కోదాడ,మార్చి 14 ( నినాదం):**
క్రీడా పాఠశాలల ప్రవేశానికి మండల స్థాయి ఎంపికలు సామవారం ఉదయం 9 గం. జడ్.పి.హెచ్.ఎస్ శాంతినగర్ లో నిర్వహించబడును. ఆన్లైన్లో నమోదు చేసుకున్న విద్యార్థులు ఆధార్ కార్డు, ఆన్లైన్ కాపి, పాస్ పోర్టు సైజు ఫోటోలలో హాజరు కావాలని అనంతగిరి మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు తెలిపినారు.

## ఉచిత కంటి చికిత్స మెగా శిబిరం వినియోగించుకోవాలి

**-సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు**



**కోదాడ,మార్చి 14(నినాదం):**
అనంతగిరి మండలంలోని వాయిల సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గద్దె రామారావు జ్ఞాపకార్థం ఉచిత కంటి శాస్త్ర చికిత్స మెగా శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు తెలిపారు. గద్దె రఘు, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోషల్ వర్కర్ చారుగుండ్ల ప్రవీణ్ రాజశేఖర్ సహకారంతో, లయన్స్ క్లబ్ కోదాడ సౌజన్యంతో ఈ శిబిరం జరుగుతుందని చెప్పారు.శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ శిబిరానికి వాయిలసింగారం, రత్నవరం,పరిసర గ్రామాల ప్రజలు ఆధార్ కార్డు తీసుకుని రావాలని సూచించారు. లయన్స్ కంటి ఆసుపత్రి సూర్యాపేట వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి పొరల చికిత్సతో పాటు కళ్లజోడును సబ్సిడీ ధర రూ.250కు అందజేస్తారని తెలిపారు. వృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## హరీష్ రెడ్డి-మనస్వి ల వివాహానికి హాజరైన మధిర సీనియర్ కాంగ్రెస్ నాయకులు



**మధిర, మార్చి 14 (నినాదం):**
శనివారం రోజు మధిర రెడ్డి గార్డెన్స్ లో మధిర మండలం మాటూరుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తల్లపురెడ్డి కృష్ణారెడ్డి–రాజ్యలక్ష్మిలా ద్వితీయ కుమారుడు హరీష్ రెడ్డి–మనస్విల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, దుంప వెంకటేశ్వర రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మాటూరుపేట సర్పంచ్ చిలువేరు బుచ్చి రామ్, పూర్ణమ్మ, మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, మాజీ కో ఆప్షన్ సభ్యులు జాకీర్ హుస్సేన్, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్రలో పాల్గొన్న మూడో వార్డు కౌన్సిలర్



**సుల్తానాబాద్, మార్చి 14( నినాదం):**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో అంజన్న ఆశీర్వాద పాద యాత్ర శనివారం కరీంనగర్ నుండి కొండగట్టుకు భారీ బిజెపి శ్రేణులతో కలిసి నిర్వహిస్తున్న సంద ర్భంగా సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని మూ డో వార్డు కౌన్సిలర్ సమత కుమార్ ఉమ్మడి కరీం నగర్ జిల్లాకు బయలుదేరి వెళ్లి ఆయనకు సంఘీ భావం తెలిపారు.